RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 80   మంగళవారం, జూలై 08, 2025 ,   పేజీలు - 8   వెల : 3/-




# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో

## తూకం వేయలేం : ప్రధాని మోదీ



**ఢిల్లీ** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ )పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్.బ్రెజిల్‌లోని రియో డీ జెనీరో‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని ) బ్రిక్స్ దేశాలుతీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్:** మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది. ప్రమాదవశాత్తూ మరణించిన సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో లో మహిళలు చేరుతున్నారు. ఇప్పటివరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేప థ్యంలో నే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు పొడగిస్తూతెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# మీకూ ఛానల్ ఉంది జాగ్రత్త

## బీఆర్ఎస్‌కు బండి సంజయ్ మాస్ వార్నింగ్



**జగిత్యాల, జులై 7:** సంస్థలపైబీఆర్ఎస్ శ్రేణులుదాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఏబీఎన్ మీద దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ కొడుకు అహంకారం తగ్గలేదన్నారు.వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.'నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్ హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని ఆంధ్రజ్యోతి నడిపింది. అప్పుడు ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు ఏబీఎన్ మద్దతు తెలిపింది. ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు

## నాటాలి : సీఎం రేవంత్ రెడ్డి




**వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 7:** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు . మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# తెలంగాణ ఇంజినీరింగ్

## సీట్ల వివరాలు వచ్చేశాయ్.




**హైదరాబాద్, జులై 7:** తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఆదివారం సాయంత్రం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు, వాటిల్లో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 171 ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయని, వీటిల్లో 1,07,218 సీట్లు ఉన్నట్లు వెల్లడించింది. వీటిల్లో కన్వీనర్ కోటా కింద దాదాపు 70 శాతం సీట్లు అంటే 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రత్యేక జాబితాను విడుదల చేసింది.సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. ఇప్పటికే అడ్మిషన్ల కోసం 95,654 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నట్లు తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన తెలిపారు. 76,494 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరైనట్లు వెల్లడించారు.

# తెలంగాణ మహిళలకు

## మరో శుభవార్త



**హైదరాబాద్,** తెలంగాణలో మహిళల అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా తాజాగా మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో మహిళల సక్షేమానికి పెద్దపీట వేస్తూ కొత్త స్టాంపు డ్యూటీ చట్టాన్ని రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక రెవెన్యూ శాఖ ప్రక్షాళనపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఈ క్రమంలో గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారు. ఇదే క్రమంలో తాజాగా మరొక సంచలన నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ సర్కార్ ముందుకు కదులుతోంది. ఈ కొత్త సవరణ బిల్లును రాబోయే శాసనసభ సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి ప్రకటించారు. కొత్త సవరణ బిల్లులో మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా వారికి స్టాంప్ డ్యూటీ తగ్గించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.అయితే ప్రస్తుతం పాత, కొత్త అపార్టుమెంట్లలోని ఫ్లాట్లకు స్టాంప్ డ్యూటీ ప్రస్తుతం ఒకే విధంగా ఉంది. పాత అపార్టు మెంట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీని తగ్గించే ఆలోచనలో ఉన్నామని మంత్రి ప్రకటించారు. దీనికి సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును తీసుకు రావడానికి కార్యాచరణ మొదలు పెట్టామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లు , 26 ఆర్టికల్స్ ను సవరించే బిల్లను 2021లో శాసనసభ

# ఇస్రో చీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడిన

# శుభాన్షు శుక్లా



**బెంగుళూరు:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లా. భారతీయ అంతరిక్ష కేంద్రం చైర్మెన్ వీ నారాయణన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆక్సియం–4 మిషన్‌లో భాగంగా శుక్లా ఐఎస్–ఎస్ వెళ్లిన విషయం తెలిసిందే. తన ఐఎస్ఎస్ ప్రయాణం సురక్షితంగా సాగేందుకు ఇస్రో సహకరించినట్లు శుక్లా చెప్పారు. జూలై 6వ తేదీన మధ్యాహ్నం వీ నారాయణన్‌తో శుక్లా సంభాషించినట్లు ఇస్రో తెలిపింది. శుక్లా ఆరోగ్య సమాచారం గురించి ఆసక్తిగా చైర్మెన్ అడిగి తెలుసుకున్నారు. స్పేస్ స్టేషన్‌లో జరుగుతున్న వివిధ రకాల శాస్త్రీయ పరిశోధనల గురించి కూడా ఆరా తీశారు. అన్ని పరిశోధనలు, కార్యక్రమాలకు చెందిన శుక్లా అనుభవాలను డాక్యుమెంట్ ఛేయాలని ఇస్రో చైర్మెన్ భావిస్తున్నారు. గగన్‌యాన్ ప్రోగ్రామ్ చేపడుతున్న నేపథ్యంలో శుక్లా అనుభవాలు ఉపయోగపడుతాయని ఇస్రో అంచనా వేస్తున్నది.

# వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్, జులై 7:** వానల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రైతులకు వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాగల ఐదు రోజులపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, మంగళవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరి కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది .సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని, మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

# వారిపై దాడి చేశారో ఖబడ్దార్



**హైదరాబాద్, జులై 7:** మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ మూకలు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు పోలీసుల నంచి సమాచారం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. ప్రజలు ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదన్నారు. మీడియా సంస్థలపై గులాబీ శ్రేణుల దాడులు దుర్మార్గ మని వ్యాఖ్యలు చేశారు. మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదైనా తప్పుగా రాస్తే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.బీఆర్ఎస్ నేతలకు హెచ్చరిక ఇకపై మీడియా సంస్థలపై, అమాయక ప్రజలపై దాడులు చేశారో ఖబడ్దా ర్.. అంతు చూస్తామని హెచ్చరించారు. మీడియా సంస్థలను బీజేపీ గౌరవిస్తోందన్నారు. తమకు వ్యతిరేకంగా రాసినా, కథనాలు ప్రచారం చేసినా తప్పులుంటే సరిదిద్దుకుం టామని తెలిపారు. కావాలని తప్పుడు వార్తలు రాస్తే చట్ట, న్యాయపరంగా ముందుకు వెళతా మే తప్ప దాడులు చేయబోమని చెప్పారు. ఎందుకంటే వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. 'మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్... టీ న్యూస్ అంతు చూస్తాం' అంటూ బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వార్నింగ్ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కార్‌కు అల్టిమేటం. .అలాగే.. పాతబస్తీ సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కట్టిన కాలేజీలో వేల మంది పిల్లలు చదువుతున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం.. అట్టడుగు పేదలకు ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీల్లో చదివే వాళ్ల జీవితాలే ముఖ్యమా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది మంది పేదల జీవితాలు పట్టవా అని మండిపడ్డారు. కష్టపడి చెమటోడ్చి ఇండ్లు కట్టుకున్న మధ్య తరగతి ప్రజలు లెక్కలేవా అంటూ ఫైర్ అయ్యారు.

# ఆ ఒక్క ఆలోచన ఇప్పుడు

## పవిత్ర కార్యక్రమంగా మారింది



**హైదరాబాద్** తన గత ఐదు పుట్టిన రోజులు వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దానికి కార్యక్రమమే కారణమని పేర్కొన్నారు. పుట్టిన రోజు నాడు పుష్పగుచ్ఛాల్ని వ్యతిరేకించాలన్న చిన్న ఆలోచనతో మొదలై.. ఇప్పుడు ప్రతి ఏడాది ఎదురుచూసే ఒక పవిత్రమైన కార్యక్రమంగా గిఫ్ట్ ఏ స్మైల్ మారిందని కేటీఆర్ అన్నారు. ఈ ప్రయాణంలో భాగమై తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.2020: కొవిడ్ కష్టకాలంలో ఆరో గ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. అందుకే కార్యక్రమం కింద తన మద్దతుదారుల సహకారంతో రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులకు 108 అంబులెన్స్‌లను అందజేశామని గుర్తు చేశారు. 2021లో 1400కి పైగా కస్టమ్ మేడ్ ట్రైవీల ర్స్‌ను అందజేశామన్నారు.2022లో ఎడ్యుకేషన్ మీద దృష్టిసారించామని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో 6 వేల సామ్‌సంగ్ ట్యాబ్‌లను విద్యార్థు లకు అందజేశామని పేర్కొన్నారు. దీనివల్ల నీట్/జేఈఈ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఇది తన జీవితంలో గుర్తుంచుకోదగిన సందర్భమని చెప్పారు .2023లో కూడా ఎడ్యుకేషన్‌పైనే మరింత దృష్టిసారించామని తెలిపారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని స్టేట్ హోమ్‌లో ఉంటున్న 116 మందికిపైగా ప్రతిభావంతులైన విద్యార్థులకుడెల్ ల్యాప్‌టాప్‌లు అందించామని, కోచింగ్ విషయంలో పూర్తి మద్దతు అందించా మని పేర్కొన్నారు. 2024లో సిరిసిల్ల జిల్లాలో నేతన్నల ఆత్మహత్యలు పెరగడం తనను కలిచివేసిందని తెలిపారు. అందుకే ఆ నేతన్నల కుటుంబాలకు సాయం అందించేందుకు గత సంవత్సరం పూర్తిగా అంకితమిచ్చానని చెప్పారుఈ ఏడాది జీవితం, ఆశ మీద దృష్టి పెట్టాలని అనుకుంటున్నట్లుగా కేటీఆర్ వెల్లడించారు. గడిచిన 18 నెలల్లో సిరిసిల్ల జిల్లాలో 4910 కాన్పులు జరిగాయని తెలిపారు.జీవితానికంటే గొప్ప మార్పు మారేదైనా ఉంటుందా అని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఆ 4910 మంది తల్లులు, శిశువులకు కేసీఆర్ కిట్‌లు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారుపుట్టిన రోజు నాడు పుష్పగుచ్ఛాల్ని వ్యతిరేకించాలన్న చిన్న లోచనతో మొదలై.. ఇప్పుడు ప్రతి ఏడాది ఎదురుచూసే ఒక పవిత్రమైన కార్యక్రమంగా గిఫ్ట్ ఏ స్మైల్ మారిందని కేటీఆర్ అన్నారు.

# 14వ వర్డ్ లో సిసి కెమరాల ప్రారంభం.
## పలు కాలనీ సమస్యల పరిష్కారానికి కృషీ చేస్తాం
### - ముప్పు శ్రీనివాస్ రెడ్డి




**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి 14 వ వార్డు శ్రీ రామ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి మరియు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలు తెలుసుకున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి మరియు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఐజిఆర్ఎస్ నిధుల ద్వారా కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు, కాలనీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లీ జులై 07(వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ**
ప్యారడైస్ సెంటర్ డ్రీమలాండ్ గార్డెన్ లో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగ వారిని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుగా నియమితులైన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న కి పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదగా జరుగుతున్న సన్మాన కార్యక్రమంలో పాల్గొని దరువు అంజన్న ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర నాగేశ్వర్ రావు, బాబ్జి, లోకేష్ రెడ్డి మరియు టీం పట్వారీ పాల్గొనటం జరిగింది

# కూకట్ పల్లీ నూతన సిఐ ని కలిసిన
# ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు



**కూకట్ పల్లీ , జూలై 07 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ నూతన సీఐగా కె వి సుబ్బారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజు కూకట్ పల్లీ ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీ ఐ కె.వి సుబ్బారావు మాట్లాడుతూ కూకట్ పల్లీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఏలాంటి సమస్యలు ,ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలనరూ. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, సుజాత,సభ్యులు శైలజ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య సమావేశంలో పాల్గొన్న
### - ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లీ జులై 07 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లీ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మహిళా శక్తి వారోత్సవాలు కార్యక్రమంలో పట్టణ సమాఖ్య మహిళా సమావేశంలో పాల్గొన్న కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. నియోజకవర్గం మహిళా సమాఖ్య సభ్యులు సివోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మొట్టమొదటిసారిగా కూకట్ పల్లీ నియోజకవర్గంలోనే పావలా వడ్డీ రుణాలు ప్రారంభించామని అది రాష్ట్రవ్యాప్తంగా విస్తృతమై నేడు ఎంతో మంది మహిళలకు చేయూతని అందిస్తుందని.. ఈనాడు మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా వారికి చిన్న పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా తక్కువ వడ్డీలతో రుణాలు అందించేందుకు ఏర్పాటు చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలని బ్యాంకులు ద్వారా రుణ సౌకర్యం ఏ విధంగా అందుకుందో వారికి తెలియ చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లు కూడా అందించామని ఇంకా అనేక రంగాల్లో వారు ఉన్నత స్థితికి చేరుకోవడానికి సహకారం అందించే విధంగా కృషి చేస్తామని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ సబియ గౌసుద్దీన్ మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవా ఫుడ్ కోర్టును ప్రారంభించిన
# చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన దేవా ఫుడ్ కోర్ట్ ని సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించి, ప్రోప్రేటర్ మురళీకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్ విజయం తంగా ముందుకు నడవాలని, రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని, వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నానని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కస్టమర్లకు సేవలు అందించాలని సూచించారు. ఎమ్మెల్యేను ఫుడ్ కోర్టు యజమాని మురళీకృష్ణ శాలువాతో సత్కరించారు. ఫుడ్ కోర్టు యజమాని మురళి కృష్ణ, డా. సౌజన్య దంపతులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మాజీ సర్పంచులు రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, మాణిక్యం, డా. విజయకుమార్, డా. అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనగా 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,
# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్పల్లి మండలం లోని పొద్దుటూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో మాదిగల ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు అనంతరం ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభకు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మల్లేష్ మాదిగ అధ్యక్షత వహించగా, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మసాయిపేట యాదగిరి మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పాల్గొని, మాట్లాడుతూ ఉద్యమ చరిత్రను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను, భవిష్యత్ కార్యాచరణను వివరిస్తూ ప్రసంగించారు. గ్రామ సభ ప్రాంగణంలో ఉన్న నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి అలాగే వీరనారి చాకలి ఐలమ్మ గార్లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొదటగా మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం సభను ప్రారంభించుకొని ఉద్యమానికి ఈ 30 ఏళ్ల కాలంగా సహకరించిన గ్రామ పుర ప్రముఖులు, వివిధ కులాల పెద్దలు, రాజకీయ ప్రముఖులు, తదితర పెద్దల్ని వారు చేసిన సహకారాన్ని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపి భవిష్యత్ పోరాటానికి కూడా అండదండలు అందించాలని అణగారిన వర్గాల ఐక్యతకు బాటలు వేయాలని కోరడం జరిగింది. అనంతరం సహకరించిన శ్రేయోభిలాషులందరినీ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు, ఈకార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ, మం డల అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ, మాజీ సర్పంచ్ ఏనుగు నర్సిం హా రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రవళిక వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు నక్క మాణిక్యం, బుర్థుల శ్రీకాంత్, మార్పిఎస్ నాయకులు చేదురువల్లి లింగం మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు , మాజీ ఉప సర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, బండ నర్సింహా, వార్డు సభ్యులు నాని రత్నం, రాంచంద్రాయ్య, రాములు, రఘుపతి రెడ్డి, మోహనరెడ్డి, జంగారెడ్డి, వివిధ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, యువజన సంఘాల అధ్యక్షులు నవ చైతన్య యూత్ ప్రెసిడెంట్ నక్క గోపాల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంల బదిలిలతో పాటు ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించాలి




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
గేజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలతో పాటే స్కూల్ అసిస్టెంటట్ మరియు సెకండరీ గ్రేడ్ టీచర్స్ ల బదిలీలను కూడా చేపట్టాలని టియుటిఎఫ్ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. డేవిడ్ ఎండి , మునీర్ పాషలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు జిహెచ్ఎం బదిలీలతోపాటే ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలని, ఎస్ఏ, ఎస్జిటి బదిలీలలో గరిష్టంగా 5 సంవత్సరాలు మాత్రమే ఉండేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సాధారణ బదిలీలు గరిష్టంగా 8 సంవత్సరాలు ఉండటంవల్ల ఇప్పటికి చాలామంది ఉపాధ్యాయులు 317 ద్వారా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా దూర ప్రాంతాలలో పనిచేసే కొందరు ఉపాధ్యాయులు పైరవీల ద్వారా పట్టణ ప్రాంతాలు డిప్యూటేషన్ తీసుకుంటున్నారని ఆరోపించడం జరిగింది. దీనికి అంతటి కారణం హెచ్ఆర్ఏ లో అధికమైన తేడా ఉండటమే ఈ తేడాను నివారించాలని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయుల యొక్క హెచ్ఆర్ఎన్ కూడా 20% నికి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 5 సంవత్సరాల నిబంధన పెట్టడం వల్ల చాలా దూర ప్రాంతంలో పనిచేసే టీచర్లకు 5 సం లోపు నిబంధన ద్వారా ఒక నెల ముందు బదిలీలు చేపట్టిన 8 సంవత్సరాల పాటు ఒక ప్రాంతంలో విధులు నిర్వహించడానికి ఆస్కారం ఉంటుందని. 8 సంవత్సరాల నిబంధన కొనసాగిస్తే ఒక్క నెల తక్కువగా ఉన్న కూడా, అనుకూలంగా ఉన్న వాళ్ళు ఒక్కోసారి 13సం " ల వరకు స్థాన చలనం కాకపోవడంతో, స్థానిక మరియు అనుకూలం లేని దూరం ప్రయాణం చేసేవారు చాలా ఇబ్బందులకు గురువుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అనుకూలంగా ఉండి కూడా స్థానికేతర మండలాల వాళ్ళు మాత్రం అలాగే కదలకుండా ఉంటున్నారని ఆరోపించారు. కాబట్టి ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి జిహెచ్ఎంల బదిలితో పాటు ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించాలని కోరడం జరిగింది.

# మహిళా శక్తి పథకం గొప్ప పథకం పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ




**కూకట్ పల్లీ జులై 07 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ**
వివేకానంద నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కూకట్ పల్లీ పట్టణ మహిళా సమాఖ్య సర్కిల్– 24 పరిధిలోని కూకట్ పల్లీ (పార్ట్), వివేకానంద నగర్ ,హైదర్ నగర్ ,ఆల్విన్ కాలనీ డివిజన్ ల పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు సభ్యులతో మహిళా శక్తి సమావేశంలో డి సి గంగాధర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన పి ఏ సి చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ శక్తి వేడుకలలో భాగంగా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులతో సమావేశం జరుపుకోవడం. వడ్డీ లేని రుణాలు మరియు2023 నుండి 2025 వరకు ఎంపిక అయిన 1447 ఎస్ హెచ్ జి సంఘాల కు %=౦%.2,80,36,790/- రెండు కోట్ల ఎనభై లక్షల ముప్పై ఆరు వేల ఏడువందల తొంభై రూపాయల మంజూరు అయినవి అని, వడ్డీ లేని రుణాలు , లోన్ ప్రమాద భీమా లభిస్తుంది అని,మహిళ శక్తీ స్కిమ్ చాలా గొప్ప స్కీమ్ అని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కోటిమంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రతి ఒక్క మహిళా కూడా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలి అని, ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళలు కూడా అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ,స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్,పోతుల రాజేందర్ ,ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్ , సి ఓ లు పాపయ్య గౌడ్, ముస్తఫా , సుజాత మరియు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడ్చల్ లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పండుగ



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
ఈరోజు మేడ్చల్ మున్సిపాలిటీ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మేడ్చల్ మండల్ ఇన్చార్జి పరశురాం మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేస్తూ ఎమ్మార్పీఎస్ సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ తో పాటు సప్పండ వర్గాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటంలో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం వృద్ధులకు వితంతువులకు 2000 పింఛన్ వికలాంగులకు 4000 పింఛన్ సాధించిన ఆకలికేకల పోరాటంతోటి ఆరు కిలోల బియ్యం సాధించి పెట్టిన పోరాట ఫలితం ఎమ్మార్పీఎస్ ది 30 ఏళ్లగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన మేడ్చల్ మండల్ లో ప్రతి ఒక్క నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు మరియు జెండా ఆవిష్కరణ లో వాళ్లను మర్యాదపూర్వకంగా సన్మానం చేయడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ జండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాఘవేందర్ గౌడ్ పాతూరి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ చాట నరేందర్ మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు రామచందర్ మాదిగ మాజీ అధ్యక్షులు యాదయ్య. మేడ్చెల్ కో 'ఇంచార్జి జీడిపల్లి శివకుమార్, వై బాలనర్సింహా మాస్ప్ జిల్లా కార్యదర్శి జీ రామకృష్ణ, వై బాలకృష్ణ, జి రాజకుమార్, ఆనంద్,బాబు, డి శంకర్, మధుసూదన్, శ్రీను, పద్మారావు, మహేష్, రాజారామ్ వై నర్సింగరావు, రమేష్, నరేందర్, అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా మేడ్చల్ లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పండుగ




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
ఈరోజు మేడ్చల్ మున్సిపాలిటీ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మేడ్చల్ మండల్ ఇన్చార్జి పరశురాం మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేస్తూ ఎమ్మార్పీఎస్ సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ తో పాటు సప్పండ వర్గాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటంలో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం వృద్ధులకు వితంతువులకు 2000 పింఛన్ వికలాంగులకు 4000 పింఛన్ సాధించిన ఆకలికేకల పోరాటంతోటి ఆరు కిలోల బియ్యం సాధించి పెట్టిన పోరాట ఫలితం ఎమ్మార్పీఎస్ ది 30 ఏళ్లగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన మేడ్చల్ మండల్ లో ప్రతి ఒక్క నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు మరియు జెండా ఆవిష్కరణ లో వాళ్లను మర్యాదపూర్వకంగా సన్మానం చేయడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ జండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాఘవేందర్ గౌడ్ పాతూరి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ చాట నరేందర్ మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు రామచందర్ మాదిగ మాజీ అధ్యక్షులు యాదయ్య. మేడ్చెల్ కో 'ఇంచార్జి జీడిపల్లి శివకుమార్, వై బాలనర్సింహా మాస్ప్ జిల్లా కార్యదర్శి జీ రామకృష్ణ, వై బాలకృష్ణ, జి రాజకుమార్, ఆనంద్,బాబు, డి శంకర్, మధుసూదన్, శ్రీను, పద్మారావు, మహేష్, రాజారామ్ వై నర్సింగరావు, రమేష్, నరేందర్, అధికారులు పాల్గొన్నారు

# నాగారం సత్యనారాయణ కాలనీ రోడ్ లో ఘోర రోడ్డు ప్రమాదం





**- ఒకరు మృతి ,మరొకరికి తీవ్ర గాయాలు**
**- నిరసన వ్యక్తం చేసినా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో, జూడియో సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి మృతుడు నారపల్లి వాసి. నాగారం నుండి ఘట్కేసర్ ఈ పెద్ద రోడ్డు మొత్తం పూర్తి అయ్యేసరికి ఇంకా ఎంతమంది ప్రాణాలు బలిగొంటారో అని స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. నాగారం మాజీ చైర్మెన్ చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ యువ నాయకులురాహుల్ రెడ్డి, నాయకులు, ప్రజలు, మృతుని బంధువులు పెద్దా ఎత్తున పాల్గొని నిరసన చేపట్టారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మృతునికి తగిన న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని మాజీ చైర్మన్ చంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం మరియు కాంట్రాక్టర్లు.ఇప్పటికే సంవత్సరం లో బహుశా ఇప్పటివరకు 5 మంది దాకా ప్రాణాలు విడిచారు. రోడ్డు తవ్వుతున్నారు. కంకర వేసి వదిలేస్తున్నారు. పెద్ద వాహనాలు ఆ కంకర పై నుండి వెళ్ళేసరికి రాళ్ళు మద్యలో వచ్చి ద్విచక్ర వాహనాలు కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.ఈ రోడ్డు పెద్దగా చేసుడేమో గాని, వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. ఆ డస్ట్ శరీరంలోకి పోయి ఆస్పత్రుల పాలు అవుతున్నారు. ఆ కంకర వల్ల వాహనాలు పాడైపోతున్నాయి. ఆ డస్ట్ వల్ల వ్యాపారాలు మొత్తం దెబ్బతిన్నాయి. కనీసం ఒక దగ్గర కంప్లీట్ చేసి ఇంకొక దగ్గర మొదలు పెట్టకుండా ఈ కొన నాగారం నుండి ఆ కొన యమనంపేట దాకా త్రవ్వి కంకర వేసి వదిలి పెట్టారు.దీనిపైన ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. లేదంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందినీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, ప్రజా ప్రతినిధులు,నాయకులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

**- భయం భయంతో వాహనదారులు వెళ్తున్నారు**
**- కుండ భానుచందర్**




మేడ్చల్ వాస్తవ తెలంగాణ
గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు బాస్ రేగడిలో, బాసు రేగడి నుండి గండి మైసమ్మ కు వెళ్లే ప్రధాన రహదారిలో మెగా ఇంజనీర్ కంపెనీకి వెళ్లి 11 కెవి స్తంభం రోడ్డుపైకి వంగి ఉండడంతో, ఏ క్షణాన కింద పడుతుందో నన్న భయంతో అటుగా వెళ్తున్న వాహనదారులు, ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని వెళ్తున్నారని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు, మున్సిపల్ అధికారులు కమిషనర్ గారు చొరవ తీసుకొని, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ %రాజు% గారి దృష్టికి తీసుకెళ్లి ఈ ఒక సమస్యను పరిష్కరిస్తారని కోరుతున్నట్లు ఉన్న భానుచందర్ తెలిపారు. ఈ రోడ్డు వైపు మ్మెలర్, మరియు హితం కాలేజ్ విద్యార్థులు అనునిత్యం అటు ఇటు తిరుగుతూ ఉంటారు, దయచేసి విద్యుత్ అధికారులు చర్యలు సమస్యను పరిష్కరించగలరని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# బీజేపీ రాష్ట్ర రథ సారథికీ శుభాకాంక్షలు తెలిపినా మున్నూరు కాపు సంఘం నాయకులు.





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ తెలంగాణా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ ఆధ్వర్యంలో,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ని కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో మీసాల చంద్రయ్య పటేల్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ ,మేడ్చల్ బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ పటేల్,వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ పటేల్,మామిండ్ల శ్రీనివాస్ పటేల్,గోనె శ్రీనివాస్ పటేల్,కర్ర వెంకటేశ్వర్ పటేల్,పోతంశెట్టి వెంకటేశ్వర రావు పటేల్,చదలవాడ ప్రవీణ్ పటేల్ తదితరులు మున్నూరు కాపు సోదరులు పాల్గొన్నారు.

# కీసర మండల కేంద్రంలో ఎంఆర్పిస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/



మేడ్చల్ జిల్లా కీసర మండలం ఎమ్మార్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అలాగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలు గణంగా జరిపి కేకు, స్వీట్ల తో సంతోషంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, మండల ఇంచార్జ్ ఎనూతల నాగేష్ మాదిగ మాట్లాడుతూ అన్ని గ్రామల కమిటీల ఏర్పాటు చేసుకొని త్వరలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నకి సన్మాన సభ ను గణంగా నిర్వహిద్దమని తెలిపారు.మరియు కీసర మండల ఎమ్మార్పిఎస్ కమిటి ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ, కంచెమిది సంతోష్ మాదిగ,తుడుం బాలరాజు మాదిగ, కార్యవర్గ సభ్యులు కానుకుంట శ్యామ్ కుమార్ మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిస్ మాజీ అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, అధికార ప్రతినిధులు శీలం మల్లేష్ మాదిగ, గంగి ఆంజనేయులు మాదిగలి మరియు మాజీ ఎంపీపీ రామారం సుజాత మాదిగ మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య మాదిగ, మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ మాదిగ, చినింగని ఆనంద్ రావ్ మాదిగ,మంకీ రాజు మాదిగ, చినింగని బాల్ రాజ్ మాదిగ, ఎర్ర సాయిలు మాదిగ,రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బందెల పరమేష్ మాదిగ, కీసర గ్రామశాఖ అధ్యక్షులు కుంటోళ్ల విజయ్ కుమార్ మాదిగ, చీర్యాల గ్రామశాఖ అధ్యక్షులు బండారి నర్సింగ్ రావ్ మాదిగ, బోడ వెంకటేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్ మాదిగా, ఆర్గనైసింగ్ సెక్రటరీ పొడువల్ల రవి కుమార్ మాదిగ, పొడువల్ల ఈశ్వర్ మాదిగ, నీరుడి మధుబాబు మాదిగ, మీసాల శ్రీశైలం మాదిగ, మంచాల రాహుల్ కృష్ణ మాదిగ, మల్లగాళ్ల శ్రీనివాస్ మాదిగ, ముక్క కుమార్ మాదిగ గరుగుల శివ మాదిగ గంగి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నూతన ఎమ్మార్వో ను సన్మానించిన రేషన్ డీలర్లు



**- మేడ్చల్ రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ తోటరాజు**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ పట్టణంలోని మేడ్చల్ ఎమ్మార్వో ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించినటువంటి ఎమ్మార్వో భూపాల్ ని మర్యాదపూర్వకంగా మేడ్చల్ పట్టణంలోని అన్ని వార్డుల రేషన్ డీలర్లు ఎమ్మార్వో భూపాల్ ని మర్యాదపూర్వకంగా మేడ్చల్ తసిల్ ఆఫీసులో కలవడం జరిగింది కలిసిన తదనంతరం వారి యొక్క సమస్యలు వారి యొక్క బిల్లుల యొక్క సకాలంలో చెల్లించి తమకు సహకరించాలని మేడ్చల్ పట్టణంలోని రేషన్ డీలర్లు అందరూ కలిసి ఎమ్మార్వో భూపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి కలవడం జరిగింది అందుకు ఎమ్మార్వో సానుకూలంగా వారి యొక్క సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు తగిన విధంగా బిల్లుల విషయంలోనూ మరియు మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకి దృష్టికి తీసుకొస్తే సకాలంలో సమస్యలకు పరిష్కారం చూపుతానని ఎమ్మార్వో భూపాల్ రేషన్ డీలర్లకు చెప్పడం జరిగింది.

# దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్

**- పాల వ్యాపారి ఇంట్లో చోరీ చేసిన ముగ్గురు నిందితులు అరెస్ట్.**



కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.
పాల వ్యాపారి ఇంట్లో చోరీ చేసిన నిందితులను జీడిమెట్ల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ నాయక్ నగర్ కు చెందిన సంగమేశ్ వయస్సు (35) వృత్తి పాల వ్యాపారం. కాగా ఇతను ఈ నెల 2వ తారీఖున పటాన్చెరువులో ఓ ఫంక్షన్ కు వెళ్ళాడు. ఫంక్షన్ కు వెళ్తున్న క్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ లో తన ఇంటి వద్ద ఉన్న వారికి ఫోన్ చేసి తను రావడానికి ఆలస్యం అవుతుందని కావున లాక్ వేయకుండా, తలుపులు దగ్గరకు మాత్రమే వేయమన్నాడు. ఈ విషయాన్ని తన వద్ద పనిచేస్తున్న ఆసిఫ్ విన్నాడు. ఇదే అదునుగా భావించిన ఆసిఫ్ తన స్నేహితులైన మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అమీర్ లను పాల వ్యాపారి అయినా సంగమేష్ ఇంటి వద్దకు పంపించాడు. అక్కడ తలుపులు దగ్గరకు మాత్రమే వేసి ఉండడంతో తలుపులు తీసుకొని లోపటికి సులువుగా వెళ్లారు. ఇంట్లో దాచి ఉంచిన మూడున్నర లక్షల రూపాయలతో పాటు ఒక ఫోన్ ను కూడా దొంగిలించి పారిపోయారు. వీరు పారిపోతున్న క్రమంలో సంగమేష్ కూతురు రిషిక వారిని గమనించింది. రాత్రి సమయంలో సంగమేశ్ ఇంటికి రావడంతో అనుమానం వచ్చిన కూతురు వెంటనే తండ్రికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. దీంతో మూడవ తారీఖున సంగమేష్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య తన బృందంతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లారు. అక్కడనుండి 5 కిలోమీటర్ల దూరం వరకు దాదాపు 130 సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దొంగతనంలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నట్లు, వారిలో ఒకరు సంగమేశ్ వద్దనే పనిచేస్తున్నట్లు గుర్తించారు. వీరు దొంగిలించిన మొబైల్ ఫోన్ను షాపూర్ నగర్ మార్కెట్లో విక్రయించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు వారిని ఆపారు. అనంతరం వాళ్లను ప్రశ్నించగా వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు చూపించలేక పోవడమే కాకుండా అనుమానస్పదంగా కనిపించారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారిని విచారించగా తాము దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వారి వద్ద నుండి రూ రెండు లక్షల 15 వేలు, నాలుగు మొబైల్ ఫోన్ లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. వారు దొంగిలించిన కొంత డబ్బును ఆన్లైన్ బెట్టింగ్ కు వాడుకున్నట్లు తెలిపారు. గతంలో వీరు ఆన్లైన్ బెట్టింగ్ ఆడి డబ్బు పోగొట్టుకొని ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు విచారణలో తెలిపారు. ఈ కేసును చేదించి నిరసనను పట్టుకొని వారి వద్ద నుండి రెండు లక్షల 15 వేల రూపాయలు రికవరీ చేసిన జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, డి ఎస్ ఐ శ్యాంబాబు వారి బృందాన్ని ఎసిపి నరేష్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, కానిస్టేబుళ్లు ప్రేమ్ కుమార్, నరేష్, మోహన్, రాజ్ కుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో ని కలిసిన బిజెపి నాయకులు

**- మేడ్చల్ బిజెపి మున్సిపాలిటీ శైలజ హరినాథ్**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ
మేడ్చల్ పట్టణంలోని నూతనంగా నియమించబడిన ఎమ్మార్వో భూపాల్ ని మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి శైలజ హరినాథ్ నాగేశ్వరరావు మురళీధర్ గుప్తా పాతూరి సుధాకర్ రెడ్డి హేమలత రెడ్డి లవంగో శ్రీకాంత్ దగ్గు రాజు దోసడి రామచంద్రారెడ్డి మైసరి రాజు కానుకట్టు వంశీ వేముల సత్యనారాయణ రెడ్డి భరత్ రెహన్ రాథోడ్ దగ్గు రాజు రాగం అర్జున్ అర్జున్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తాగుతూ పట్టుబడ్డ ఆరుగురు నిందితులు : డీఎస్పీ నరేందర్ గౌడ్



**- గంజాయి సేవించిన, రవాణా చేసిన కఠిన చర్యలు : సీఐ రంగా కృష్ణ**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ పరిధిలోని పోతరాజు పల్లి గ్రామ శివారు లోని హనుమాన్ వెంచర్ లో ఎనిమిది మంది వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా మరియు తాగుతూన్నరన్న పక్క సమాచారం మేరకు అక్కడికి వెళ్ళిన పోలీసులు గంజాయి తాగుతూ కనపడ్డ తుమ్మల ప్రశాంత్, బోసు కనకరాజు, బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ పాశ్వాన్, సంతు కుమార్, హరీ రామ్ హీరా, విరితో పాటు మరో ఇద్దరు మైనార్లు ఉన్నారు, తప్పించుకు పారిపోయిన పిట్ల నవీన్, మోరల్ లక్ష్మణ్ వీరిద్దరిదీ కిష్టాపూర్ గ్రామంగా గుర్తించిన పోలీసులు, మొత్తం ఎనిమిది మంది యువకులు అందులో ఆరుగురు యువకులు పట్టుబడగా అందులో ఇద్దరు మైనార్లు, ఇద్దరు యువకులు పారిపోయారు, వారి వద్ద నుంచి 260 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు, 3000- వేల రూపాయల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాదినపరుచుకున్న పోలీసులు ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయాలు చేసిన, సేవించిన, రవాణా చేసిన వ్యక్తుల వివరాలు తెలిస్తే సమాచా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు, తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ , ఎస్ఐ శివానందం, సిబ్బంది కృష్ణ,

# పోగొట్టుకున్న 69 మొబైల్స్ రికవరీ



కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.
బాలానగర్ జోన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్నట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి తెలిపారు. సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బాధితులకు అందజేశారు.పోగొట్టుకున్న, చోరీకి గురైన 69 మొబైల్ ఫోన్లను (సుమారు రూ.15 లక్షల 20 వేల రూపాయల విలువగల) ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించినట్లు తెలియజేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 36, సనత్ నగర్ 23, బాలానగర్ 7, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు.

# మూసాపేట్ లో వ్యక్తి అదృశ్యం



**కూకట్ పల్లీ జులై 07 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో ఓ వ్యక్తి అదృశ్యం. కూకట్ పల్లీ సీ ఐ కె వి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం, లింగరాజ్ బారిక్ తండ్రి పేరు బీమా వయసు 56 సంవత్సరాలు. నివాసం ఎస్ ఎమ్ మోడల్ పాఠశాల జనతా నగర్ మూసాపేట్. జులై 6 ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంటి నుండి వెళ్ళాడని అటి వ్యక్తి గురచి సమాచారం తెలిస్తే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసిందిగా తెలిపారు. ఫోన్: 8712673149, 8712568115.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నల్లగొండ టౌన్**

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ 31 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం చర్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్రం గణేష్ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి అనే పార్టీని మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల క్రితం స్థాపించి ఎన్నో ఒడిదుడుకులు, అవమానాలు ఎదుర్కొని నిలబడ్డారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా చెదరకుండా, పదవులకు ఆశపడకుండా, దళిత జాతి పిల్లల భవిష్యత్తు కోసం పోరాడారని ఆ పోరాటంతోనే ఈరోజు ఎస్సీ వర్గీకరణను సాధించారని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ అంటే కేవలం దళితుల కోసం కాదని అన్ని కులాల కోసం,అన్ని మతాల కోసం ఎన్నో సామాజిక ఉద్యమాలు చేపట్టి ఆరోగ్యశ్రీ పథకము,తెల్ల రేషన్ కార్డులు, వికలాంగులకు పింఛన్లు, ఇలాంటి సామాజిక ఉద్యమాల కోసం పోరాటలు చేసి విజయం సాధించిందని తెలియజేశారు. స్థానిక మాజీ కౌన్సిలర్ ఏర్పుల రవికుమార్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగా ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా దళితుల కోసం, ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేసిందని, ఇదే క్రమంలో ఎస్సీ వర్గీకరణలు కూడా సాధించిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలైన సందర్భంగా యువకులు, విద్యార్థులు ఈ వర్గీకరణను పూర్తిగా వినియోగం చేసుకోవాలని దీనిపై యువకులకు అవగాహన పెంచేందుకు అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రమేష్ , ముత్తయ్య,నరసింహ, మహేష్, వెంకన్న,మధు, విగ్నేష్, అశోక్,ప్రవీణ్,హరి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత యశ్వంత్ కుమార్ మేరును పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



**చాంద్రాయణగుట్ట,** పాతబస్తీకి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.యశ్వంత్ కుమార్ మేరును జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. యశ్వంత్ కుమార్ తల్లి కె.సక్కుబాయి ఇటీవల మరణించారనే విషయాన్ని తెలుసుకున్న కవిత సోమవారం లాల్ దర్వాజాలోని యశ్వంత్ కుమార్ నివాసానికి వచ్చి సక్కుబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యశ్వంత్ కుమార్ ను వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తన సానుభూతి తెలిపారు. కొద్దిసేపు యశ్వంత్ కుమార్ తో కవిత సంభాషించి వారి తల్లి మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. కవితతో పాటు బిఆర్ ఎస్ చార్మినార్ నియోజకవర్గం ఇంచార్జి సలావుద్దీన్ లోధి, జాగృతి నగర ఉపాధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ, మణికొండ విజయ్ కుమార్, అంబటి రాజేష్, వికాస్, పంకజ్ కుమార్ ఉన్నారు.

# జూనియర్ కళాశాల లో అటవీ, బంజారాల నృత్య ప్రదర్శన.



**తనకల్లు జులై 7**

తనకల్లు మండల కేంద్రమైన స్థానిక తనకల్లు గోవిందు నరసింహారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అనంత అటవీ మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బంజారా నృత్య ప్రదర్శన జరిగింది. ఆంధ్రప్రదేశ్ భాష సాంస్కృతిక శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షులు తోట నరసింహులు వివరించారు. అధ్యక్షులు మాట్లాడుతూ:-పురాతనమైన గ్రామాలు తోలుబొమ్మలాటలు, లంబాడి నృత్యాలు,జానపద కళలు మరుగున పడకుండా ప్రభుత్వాలు ప్రోత్సహించి అభివృద్ధి పరచాలని కోఆర్డినేటర్ శివశంకర్ రావు కోరారు. బంజారా నృత్య ప్రదర్శన గిరిజనులు తమ సంప్రదాయక రీతిలో గేయాలు పాడుతూ ప్రదర్శన చేశారు వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్ కు సంఘీభావం తెలుపుతూ కొన్ని పాటలు పాడి నృత్య ప్రజలను చేశారు వెనుకబడిన గిరిజనుల,కోయజాతి లంబాడీల సాధకబాదాల గురించి పాటలు పాడి నృత్య ప్రదర్శన చేశారు. ప్రజలు,విద్యార్థినీ, విద్యార్థులు సిబ్బంది బంజారా నృత్య ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ చెన్నకేశవ ప్రసాద్, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు,అనంత అటవీ గ్రామీణ అభివృద్ధి సమస్త బంధు మిత్రులు,అధ్యక్షులు తోట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గౌలిపురా దేవాలయానికి రూ.50,001ల విరాళం అందజేసిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు



**చాంద్రాయణగుట్ట,** గౌలిపురా లోని శ్రీశ్రీశ్రీ మహంకాళి మాతేశ్వరి భారతమాత దేవాలయం, శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయానికి విరాళంగా గౌలిపురాకు చెందిన జైహింద్ హొటల్ యజమాని కూచ జానకీరామ్ ముదిరాజ్ కుమారుడు కూచ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు రూ. 50,001లను అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర ఆలయ ముఖ్య సలహదారులు కె.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ను శాలువా, మెమెంటో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లి మధుసూదన్ గిరి, ఉపాధ్యక్షులు బి.వై.శ్రీకాంత్, కోశాధికారి బొడ్డు సాయిబాబా, సదానంద్, ఎం. వినోద్, చందు గౌడ్, మహేందర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత కృష్ణ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి: బక్క సత్యనారాయణ గౌడ్

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రజా నాయకులు రేఖల కృష్ణ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ఉన్నత స్థానాలలో ఉండాలని రేణుక మాత అమ్మవారిని కోరుకుంటున్నట్లు తూప్రాన్ మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బక్క సత్యనారాయణ గౌడ్ తెలిపారు. రేఖల కృష్ణ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆయన మనోహరాబాద్ లోని రేణుక అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి రేణుక అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం జన్మదిన సందర్భంగా పలువురు నాయకులు కేక్ కట్ చేసి శాలువ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ కొంపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మనోహరాబాద్ మాజీ ఉపసర్పంచ్ నరసింగరావు గౌడ్, తూప్రాన్ మండలం ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బక్క






సత్యనారాయణ గౌడ్ పెంటా గౌడ్, శోభన్ రాజ్ గౌడ్, రమేష్, అంజయ్య గౌడ్ ,పూర్ణచంద్రరావు, ఖదీర్, రాజు, పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి.. సిఐ నాగరాజు

**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

విద్యార్థి దశ నుండే టాపిక్ పై అవగాహన కలిగి ఉండాలని అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం జీడిమెట్ల విలేజ్ లోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులతో ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల గ్రామం నుండి గాంధీ విగ్రహం, ఎన్ హెచ్ 44 వరకు విద్యార్థులతో వివిధ ప్లకార్డులను ప్రదర్శించి, సమాజంలో అవగాహన, ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడానికి, ట్రాఫిక్ అవగాహన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను






హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనల కు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక విద్యార్థి కూడా వారి కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనల గురించి క్షుణ్ణంగా తెలియజేయాలని వివరించారు.

# భక్తుల పాలిట కల్పవల్లిగా లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారు.







**- ఆషాడమాసంలో ఆనవాయితీగా అమ్మవార్లకు బోనాల సమర్పణ.**

**- భాగ్యనగరంలో దశాబ్దాలుగా బోనాల జాతర ఉత్సవాలు.**

**చాంద్రాయణగుట్ట,** కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కల్పవల్లిగా విలసిల్లుతుంది లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారు. తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ప్రతి ఆషాఢమాసంలో మహంకాళి దేవాలయంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ బోనాల జాతర ఉత్సవాలను తిలకించేందుకు తెలంగాణ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకునే చల్లని తల్లి కావడంతో ఈ ఆలయానికి భక్తుల తాకిడి ఎల్లవేళలా ఉంటుంది. లాల్ దర్వాజా బోనాల ఉత్సవాల సందర్భంగా ఈ ఆలయంలో పది రోజుల పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ధ్వజారోహణతో ప్రారంభమయ్యే ఈ పూజా కార్యక్రమంలో ఘట స్థాపన, శాకాంబరి పూజ, తొట్టెల ఊరేగింపు, బలిహరణ, బోనం సమర్పణ, పట్టు వస్త్రాల సమర్పణ, రంగం పోతురాజు గావు, ఘటం ఊరేగింపులు ప్రధానమైనవి. ఈ ఏడాది దేవాలయంలో బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. **-మహంకాళమ్మకు ఆషాఢ మాసం ఎంతో ప్రీతి పాత్రమైంది.** అమ్మల గన్న అమ్మ....మహంకాళమ్మకు ఆషాఢ మాసం ఎంతో ప్రీతి పాత్రమైంది. ప్రతి ఇంటి నుంచి ఆడ పడుచులు పసుపు, కుంకుమతో అలంకరించిన పాత్రలో అగ్ని సాక్షిగా నైవేద్యం (బోనం) సమర్పించడం అమ్మవారికి ఎంతో సంబురాన్ని కలిగిస్తోంది. గ్రామ పొలిమేరలలో ఉండే అమ్మవార్లకు ఈ ఆషాఢమాసం మొత్తం భక్తులు బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఆది పరాశక్తిని మాఘ, చైత్ర, అశ్వయుజ, ఆషాఢ మాసాలలో పూజించాలని పురాణాలలో ఉంది. అందులో భాగంగానే తెలంగాణ ప్రాంతంలో సమస్త జగత్తుకూ మూలాధారమైన అమ్మవారిని బోనాల పేరుతో అంగరంగ వైభవంగా పూజిస్తారు. సంప్రదాయం...శాస్త్రీయతల కలబోత బోనాల పండుగ. విస్తారంగా కురిసే వర్షాలతో ఈ మాసంలో కలరా, మలేరియా లాంటి అంటువ్యాధులు చాలా త్వరగా వ్యాపిస్తుంటాయి. ఈ సీజన్‌లో వచ్చే ఈ అంటువ్యాధులు మనుషులపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. సాధారణంగా ఈ అంటు వ్యాధులు క్రిమీ కీటకాలతో పాటు జంతువుల నుంచి సోకుతుంటాయి. అంటువ్యాధులు, ప్రకృతి వైపరీత్యాలు రాకుండా చూడాలని అమ్మవార్లను వేడుకొని భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఈ బోనాల పండుగలో ఆచారం, సంప్రదాయంతో పాటు శాస్త్రీయ కారణాలు కూడా ఉండడం మరో విశేషం. బోనాల సందర్భంగా మహిళలు కాళ్లకు రాసుకునే పసుపుతో వానాకాలంలో అరికాళు చెడకుండా ఉంటాయి. దీంతో పాటు ఈ పండుగకు అలంకారంగా ప్రతి ఇంటి గుమ్మాలకు, వీధి వీధికి వేపాకు మండలు కడుతారు. ఆ వేపాకులో ఉండే గుణం ద్వారా క్రిమీ కీటకాలు నాశనం అవడంతో పాటు అంటు వ్యాధులు కూడా దరిచేరవు. **-మానవ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా బోనం అలంకరణ.** బోనం అలంకరణతో కూడా మానవ జీవన విధానాన్ని పోల్చుతారు. బోనాన్ని మూడు అంతస్థులుగా పేరుస్తారు. మొదటగా కుండలో ఉడకబెట్టిన అన్నం, బెల్లం, పెరుగు, వేపాకులు పెట్టి....దానిపైన పులుసు (సాకనీరు) ....దానిపైన వేపాకులు పెట్టి దీపం ఏర్పాటు చేస్తారు. కాగా బోనాన్ని మానవ శరీరంగా... అన్నాన్ని ఆత్మ నైవేద్య ప్రసాదంగా... బొట్లు మనిషికి ఉండే అలంకరణగా... మధ్యలో ఏర్పాటు చేసే వేపాకులు మనిషి జీవితంలోని అనుభవాలకు ప్రతిరూపంగా కూడా భావిస్తారు. **-,అక్కలకు రక్షణగా తమ్ముడు పోతరాజు.** గ్రామ పొలిమెరలలో ఉండే మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ తదితర అక్కా చెల్లెళ్లను అంటుకునే తమ్ముడు పోతరాజు ఉంటాడు. అమ్మవారికి నైవేద్యం అర్పించేటప్పుడు దుష్ట శక్తులు రాకుండా పోతరాజు చేతిలో ఉన్న కొరడాతో తరముతూ మాతకు బోనం సమర్పించే వరకు రక్షకుడిగా ఉంటారు. ఈ తంతు ఎంతో పవిత్రంగా కొనసాగుతుంది. బోనాల రోజున స్త్రీలు తలస్నానం చేసి, పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి, బోనం తయారు చేసి తలపై పెట్టుకొని వెళ్లి సమర్పిస్తారు. శక్తి స్వరూపిణైన మహంకాళికి భక్తి శ్రద్ధలతో భోజనాన్ని తాము మొక్కుకున్న రీతిలో సమర్పిచుకోవడాన్నే బోనాలు అంటారు. **-భాగ్యనగరంలో దశాబ్ధాలుగా బోనాల జాతర ఉత్సవాలు.** భిన్న సంస్కృతుల మేళవింపుగా నిలిచిన భాగ్యనగరంలో బోనాల వేడుక దశాబ్ధాల నుంచి ఘనంగా కొనసాగుతూ వస్తుంది. అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు నిర్వహించే ఈ ఆషాఢ బోనాల జాతర ఉత్సవాలలో ఎన్నో విశిష్టతలు నెలకొని ఉన్నాయి. ఒక్కో ఘట్టంలో ఒక్కో విశ్వాసం ఉంటుంది. డప్పుల దరువులు, తప్పెట మోతలు, పోతరాజుల విన్యాసాలు, పలహారపు బండ్ల ఊరేగింపు, బంధువుల సందడి, బోనాల అలంకరణ, ఆడపడుచుల ఆనందం, సంప్రదాయ వస్త్రాధారణ, పోతరాజుల వీరంగాలు, శివసత్తుల చిందులు, యువకుల కోలాహలం... ఇలా ఈ పండుగకు ఉన్న ప్రత్యేకతలు అన్నీ ఇన్నీ కావు. మైకుల్లో మోగే జానపదాలు, ఆత్మీయుల పలకరింపులు ఈ ఉత్సవాలలో ప్రస్ఫుటిస్తాయి.

# కేజీబీవీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

**- అప్ గ్రేడ్ అయినా కేజీబీవీ లలో అదనపు సిబ్బందిని నియమించాలి**

**- కలెక్టరేట్ ఎదుట ఐ,ఎఫ్, టి,యు నిరసన**

**నల్లగొండ టౌన్**

కేజీబీవీ లలో నాన్ టీచింగ్ వర్కర్స్ కు వేతనాలు పెంచాలని సోమవారం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టి యు -అనుబంధం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ కీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్నా నాన్ టీచింగ్ వర్కర్ల కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించబడిన డ్యూటీ టైమ్ టేబుల్ ప్రకారం కాకుండా కేజీబీవీ లలో నైట్ డ్యూటీలను నాన్ టీచింగ్ వర్కర్స్ కు కూడా కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యార్థినీలకు వంటలు వండి,పిల్లలకు వడ్డించి, తరగతి గదులు, బాత్రూం శుభ్రం చేసి పొద్దస్తమానం పనిచేసి మళ్లీ నైట్ డ్యూటీలు కూడా చేయాలంటే నాన్ టీచింగ్ వర్కర్లపై శారీరిక శ్రమ,అదనపు పని భారం పడుతుందని తెలిపారు. దీంతో మానసికంగా ఆవేదనకు గురవుతున్నారని, డ్యూటీ చార్ట్ ప్రకారం




అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని, దీని ప్రభావం కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ కుటుంబాలను పోషించుకోవడం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని కోరారు. పని భద్రత లేదని, పిఎఫ్ , ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని, సమాన పనికి సమాన వేతనం చెల్లించడం లేదని. మాకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాల పెంచాలని,సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. కేజీబీవీ లలో అప్గ్రేడ్ అయిన స్కూల్స్ లలో అదుపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టియు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, కేజీబీవీ యూనియన్ నాయకులు జి నర్మద, ఎం అంజమ్మ, సిహెచ్ విజయలక్ష్మి, డి సునీత, జి పూలమ్మ, ఏ లక్ష్మి, వి మంగమ్మ, యాదమ్మ, ఎం కమలమ్మ, ఆర్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శాంతియుత నిరసనను అడ్డుకున్న పోలీసులు



**ములుగు** జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యానికి ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేశ్ మృతి పట్ల శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.ప్రశ్నించే గొంతుకలపై దాడులకు నిరసనగా, పాత్రికేయులపై భౌతిక దాడులకు వ్యతిరేకంగా శాంతియుత వాతావరణంలో నిరసన తెలిపేందుకు బయలుదేరిన ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, వై.సతీశ్ రెడ్డి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులను సోమవారం నాడు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ములుగులో మంత్రి సీతక్క, వారి అనుచరులు చేస్తున్న ఆగడాలు శ్రుతి మించుతున్నాయని ఆరోపించారు. మంత్రి సీతక్క దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి అంటూ హితువు పలికారు.

# పారిశుధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం



**బేగంపేట, జూలై 7:** పారిశుధ్య నిర్వహణలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకలకమైనదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించగలరని అన్నారు. కార్మికులు పారిశుధ్య విధుల నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్ధాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.

# ప్రజావాణి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**భువనగిరి కలెక్టరేట్, జులై 07 :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సిబ్బందికి సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి సమస్యలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారాలు చూపాలన్నారు. సోమవారం నాటి ప్రజావాణిలో 48 అర్జీలను స్వీకరించగా అందులో రెవెన్యూ శాఖకు- 34, పంచాయతీ శాఖకు-5, వ్యవసాయ శాఖకు-2, గ్రామీణాభివృద్ధి శాఖకు-2, హౌసింగ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపాలిటీ, జిల్లా సంక్షేమ శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చినట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, బడిబాట, వన మహోత్సవం, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్షించి మాట్లాడారు.జిల్లాలో మొదటి విడతలో గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంకా పునాది తీసుకోని వారిని త్వరగా తీసుకునేలా మండల తాసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్‌మెంట్ తీసుకున్న వారికి ప్రతి సోమవారం రూ. లక్ష వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగిందని, చాలా మంది ప్రైవేట్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పొందుతున్నట్లు తెలిపారు.వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మొక్కలు నాటిన తర్వాత, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా మొక్క నాటిన వారిపై ఉందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు సోలార్ ప్లాంట్, ప్రెటోల్ బంక్‌లు, మహిళా శక్తి క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 10 గంటల పని జీఓని రద్దు చేయాలి




**చండూరు, జూలై 07 :** రోజుకు 10 గంటల పని విధానానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ జీఓ నంబర్ 282 జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ చండూరు మండల కేంద్రంలో జీఓ ప్రతులను ప్రజా సంఘాల నాయకుడు బండ శ్రీశైలం నేతృత్వంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయాన్ని కార్మిక వర్గం, ఉద్యోగ వర్గాలు, ప్రజా సంఘాలు, ప్రజలు వ్యతిరేకిస్తూ ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సర్కార్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా పయనిస్తుందన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి, కట్టు బానిసలుగా మార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెగ ఆరాటపడుతుందని విమర్శించారు.

# స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్** పోలీసులు స్వర్ణకారులను వేధించడం మానుకోవాలని ఎమ్మెల్సీ కవితఅన్నారు. కేసులకు భయపడి స్వర్ణకా రులు ఆత్మహత్య లుచేసుకోవద్దని కోరారు. బంగారం వృత్తి చేసుకునే వారికి సర్కారు రుణాలు ఇవ్వాలని, కార్పొరేట్ సంస్థల తో పోటీపడేలా విశ్వకర్మలకు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న స్వర్ణకా రుల ఆత్మహత్యలు కలిచి వేస్తున్నాయని కవిత ఆవేదన వ్యక్తంచేశారు. విశ్వకర్మ వృత్తుల వారు యావత్ దేశానికే ఊపిరి పోస్తున్నారని, కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఆయా వృత్తులకు ఆదరణ తగ్గిపోయిందని అన్నారు. క్రమేణ వృత్తిపని చేస్తున్న వారికి ఉపాధి లేకుండా పోతోందని, వారి జీవనం నడవడమే ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు.మన దేశంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, నగలను ఎంతో పవిత్రంగా చూస్తారని, కేవలం స్వర్ణకారులే కాకుండా ఇతర కులాల వారు కూడా ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నారని, మహిళగా మెట్టెలు, మంగళసూ త్రాలు చేయించాలంటే స్వర్ణకారుడి దగ్గరికి వెళ్తామే తప్ప పెద్దపెద్ద షాపులకు వెళ్లమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారతీయులు పవిత్రంగా భావించే బంగారు, వెండి ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు.దొంగ బంగారం కొన్నారని పోలీసులు స్వర్ణకారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఆ బంగారం అమ్మిన దొంగలను మాత్రం పట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక కొందరు స్వర్ణకారులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. తాను నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకున్నానని గుర్తుచేశారు.స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్న 411 చట్టానికి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని, ఏపీలోనూ 411 చట్టం కింద కేసులు పెట్టి స్వర్ణకారులను వేధిస్తున్నారని కవిత తెలిపారు. ఎమ్మెల్సీగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, బీసీల కోసం ఉద్యమిస్తున్న నాయకురాలిగా ఈ చట్టం సవరణ కోసం పోరాడుతానని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చినట్టుగానే స్వర్ణకారులతోపాటు అన్ని చేతివృత్తిదారులను ఆదుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. అప్పుడే చేతివృత్తులవారు కార్పొరేట్ సంస్థలతో ధీటుగా నిలబడగలుగుతారని కవిత అన్నారు. కొందరు పోలీసుల పేరు చెప్పి స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. అలాంటి నకిలీ పోలీసులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లేదా సమీపంలోని నాయకులను ఆశ్రయించాలని సూచించారు. అంతే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని చెప్పారు. ఒక సోదరిగా మిమ్మల్ని కోరుతున్నానని, ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు.

# వాళ్ల పౌరసత్వం గల్లంతవుతుంది

## బీహార్‌లో ఓటర్ లిస్టు సవరణపై అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్** : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ లిస్ట్ ను సవరించాలని నిర్ణయించడంపై ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అసహనం వ్యక్తం చేశారు.తాను ఓటర్ జాబితా సవరణకు వ్యతిరేకంగా కాదని, కానీ ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు జాబితాను సవరించాలనుకోవడం సముచితం కాదని అన్నారు. ప్రజలకు కొంత సమయం ఇస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. బీహార్ ఓటర్ లిస్టు సవరణపై తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి వెళ్లిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సవరించే ఓటర్ జాబితాలో 15 నుంచి 20 శాతం మంది పేర్లు గల్లంతైనా వాళ్లు కేవలం తమ ఓటు హక్కును మాత్రమే కోల్పోరని, తమ పౌరసత్వాన్ని కూడా కోల్పోతారని అసదుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజల జీవనానికి సంబంధించిన సమస్య అని అన్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలో ఓటర్ జాబితాను సవరించడం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల సంఘంతీరుతో బీహార్ పౌరులు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని, ఎలాంటి సమస్యలు ఎదురుకానున్నాయనే విషయాన్ని తాను ఎన్నికల సంఘం దృష్టికి తేదలుచుకున్నానని, అందుకే ఇక్కడికి వచ్చానని ఒవైసీ చెప్పారు

# ఆస్పత్రుల్లో అవసరమైన అన్ని మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి



**హైదరాబాద్:** కొత్త టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ త్వరగా కొనుగోలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ) అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. తెలంగాణ సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనరసింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడారు.డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫర్నీచర్ కొనుగోలు చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ నిర్దేశించారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీలని అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వీవీపీ కమిషనర్, డీహెచ్‌ను అడిగారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు మంత్రి దామోదర రాజనరసింహ. ఆయా ఆస్పత్రుల్లో ఉన్న ప్లేట్‌లెట్ సపరేషన్ మిషన్లు మంచిగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు. టీ డయాగ్నస్టిక్స్ హబ్స్‌లో అన్నిరకాల టెస్టులు, స్కాన్లు చేయాలని మంత్రి నిర్దేశించారు. ఒక్క టెస్టు కోసం కూడా పేషెంట్‌ను బయటకు పంపించొద్దని, ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించాలని, 24 గంటల్లోగా రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లోనూ బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్ఐ మిషన్ల కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు.

# మంత్రి పదవిపై దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఛాలెంజ్‌ని మాజీ మంత్రి కేటీఆర్ స్వాగతించాలి కానీ వక్రీకరించడం మంచిది కాదని హితవు పలికారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ అంతర్గత సమస్యలు పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. ఛానల్ ఫాలో అవ్వండిచాలామంది బీజేపీ బీసీ నేతలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవికోసం ప్రయత్నం చేసినా ఓసీకి ఇచ్చారని చెప్పుకొచ్చారు దానం నాగేందర్. బీజేపీ నేతలు ఇంకా ఊహల్లోనే ఉన్నారని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్‌కి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పేరుకే పసుపు బోర్డు ఉందని.. దానికి కనీసం ఆఫీస్ కూడా లేదని విమర్శించారు. తన మంత్రి పదవి అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తోందని దానం నాగేందర్ పేర్కొన్నారు.ఢిల్లీకి దానం నాగేందర్..అయితే.. దానం నాగేందర్ ఇవాళ(సోమవారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీ అగ్ర నేతలను ఎమ్మెల్యే కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరనున్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు మంత్రి పదవులను ఇటీవల ఏఐసీసీ హై కమాండ్ భర్తీ చేసింది. మిగిలిన పదవులను కూడా భర్తీ చేయడానికి హై కమాండ్ కసరత్తు చేస్తోంది. ఈ సారి భర్తీ చేసే మంత్రి పదవుల్లో బీసీలు, ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని ఆ సామాజిక వర్గాల నేతలు కోరుతున్నారు. అయితే అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనని కాంగ్రెస్ నేతలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం : రాంబాబు




**నల్లబెల్లి,జులై 07 :** కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి అంకితం అని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు అన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించిన కార్మిక ఉద్యమ నాయకుడు గుండెబోయిన కొమురయ్య సంతాప సభ బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన నర్సంపేట పట్టణ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అనేక సమ్మెలు, పోరాటాలు నిర్వహించిన కొమురయ్య జీవితం ఈ తరం కార్మిక నాయకులకు ఆదర్శమన్నారు.ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఇప్పుడు కార్మిక వర్గ హక్కుల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడమే నిజమైన నివాళులు అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.%రి% రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానం తీసుకురావడానికి జీవో నెంబర్ రెండును తీసుకోవచ్చిందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడేం మల్లేశం, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అమాలి శ్రీనివాస్, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపల్లి మునీశ్వర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిఐటియు జిల్లా నాయకులు హనుమకొండ శ్రీధర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, రిక్షా యూనియన్ గౌరవాధ్యక్షులు మేడిద శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర సభ్యులు గడ్డం సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, గాండ్ల రాములు మంద మల్లయ్య,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ హైదరాబాదీ వైద్యుడిని మెచ్చుకున్న ఆర్మీ చీఫ్

**హైదరాబాద్** అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిమెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు.రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్ కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల ఝల్లు కురుస్తోంది.అసలేమైందంటే గత శనివారం ఓ గర్భిణి పాన్వెల్-ఘోరఖ్‌పూర్ రైలులో ప్రయాణిస్తుండగా ఆమెకు తీవ్రమైన పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆస్పత్రికి తరలించడం కోసం ఝాన్సీ రైల్వేస్టేషన్‌లో ఆమెను కిందకు దించారు. రైలు దిగగానే వీల్‌చైర్‌లో లిఫ్టు దగ్గరకు తీసుకెళ్లగా



నొప్పి తీవ్రమై విలవిల్లాడుతూ ఆమె కింద పడిపోయింది. అది చూసి అక్కడే హైదరాబాద్ వెళ్లే రైలు కోసం వేచిచూస్తున్న ఆర్మీ వైద్యుడు మేజర్ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా (31) స్పందించాడు.రైల్వే సిబ్బంది సాయంతో ఆమెకు ప్లాట్‌ఫామ్‌పైనే అత్యవసరంగా డెలివరీ చేసేందుకు సిద్ధమయ్యాడు. రైల్వే సిబ్బంది తమ దగ్గరున్న సామాగ్రితో చాటు ఏర్పాటు చేయగా.. వైద్యుడు కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేశాడు. డెలివరీ అనంతరం తల్లీబిడ్డ క్షేమం అని నిర్ధారించుకున్న తర్వాత హెయిర్ క్లిప్‌తో బొడ్డుతాడును లాక్ చేసి, పాకెట్ నైఫ్‌తో దాన్ని కత్తిరించాడు. సదరు గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

## నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ డ్రైవర్

**మధిర, జూలై 07:** మధిర ఆర్టీసీ డిపో బస్ డ్రైవంమధిర ఏ. వెంకటేశ్వర్లు తన నిజాయితీని చాటుకున్నారు. మధిర డిపోకు చెందిన బస్సు టీఎస్04జెడ్0309 సూపర్ లెగ్జరీ హైదరాబాదులోని బీహెచ్ఈఎల్ నుంచి మధిరకు వస్తున్నది. ఈ క్రమంలో బోనకల్లు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీహెచ్ హనుమంతరావు హైదరాబాద్‌లోని



జేఎన్టీయూ వద్ద బస్సు ఎక్కారు. బోనకల్లు ఎక్స్ రోడ్డు వరకు వెళ్తున్న ఆయన విలువైన వస్తువులు, డబ్బుతో కూడిన బ్యాగుతో ప్రయాణిస్తున్నారు. తన గమ్యస్థానం రావడంతో ఆ బ్యాగును కూర్చున్న సీట్లో మర్చిపోయి బస్సు దిగిపోయారు.అయితే బస్సు మధిర డిపోకి వెళ్లిన తర్వాత ఆ బస్సులో బ్యాగ్ ఉండటాన్ని గమనించిన డ్రైవర్.. దానిని పరిశీలించారు. దీంతో అందులో రూ.2000 నగదు, బంగారపు నక్లేస్, బంగారపు చైన్, బంగారపు చెవి దిద్దులు, మొబైల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. కాగా, తన బ్యాగ్‌ని మర్చిపోయినట్లు గ్రహించిన బాధితుడు.. మధిర ఆర్టీసీ డిపో వద్దుకు చేరుకున్నారు. బ్యాగులో సుమారు రూ.10 లక్షల విలువ చేసే వస్తువులు ఉన్నాయని చెప్పారు. దీంతో దానిని ట్రాఫిక్ ఇన్‌చార్జ్ బీ. వెంకటేశ్వర్లు, మధిర బస్టాండ్ కంట్రోలర్ ఎస్‌కే. కాలేషా, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో ప్రయాణికుడికి అప్పగించారు. పోయిన బ్యాగ్‌ని తిరిగి అందజేసిన డ్రైవర్ వెంకటేశ్వర్లు, డిపో అధికారులకు హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

# పచ్చదనం పెంపులో మహిళల భాగస్వామ్యం

**జగిత్యాల, జూలై 07 :** పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపుపై కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొక్కలు నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అమ్మ పేరిట ఒక మొక్క నాటండి (ఏక్ పేడ్ మాకా నామ్ పే)నినాదంతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో మెప్మా అధ్వర్యంలో రెండు స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేశారు. వీటి కోసం రెండు స్థలాలను పరిశీలించారు. జూన్ 5 నుంచి ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నారు. చెరువు పరిసరాల్లో పచ్చదనం ఉట్టిపడేలా..పచ్చదనం క్రమేణ కనుమరుగవుతుండటంతో పట్టణ ప్రాంతాల్లో ఎండతీవ్రత అధికమవుతుంది. ముఖ్యంగా వేసవిలో వీచే వడగాలులతో జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. సమస్యను గుర్తించిన కేంద్రం పట్టణాల్లో విరివిగా మొక్కలు నాటాలని సంకల్పించింది. అమృతమిత్రలో భాగంగా మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం పట్టణ పరిధిలోని రెండు స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు, మోతె చెరువు కట్టలపై మొక్కలను నాటేందుకు నాలుగు గ్రూపులకు సంబంధించి 12 మంది సభ్యులను ఎంపిక చేశారు. వీరికి మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలు అప్పగిస్తారు. ఇందుకోసం వారికి కొంత మొత్తం కూడా అందజేయనున్నారు. ఎంత నగదు చెల్లిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. చెరువు కట్టల వద్ద భారీ వృక్షాలుగా ఎదిగే తబిబుయా, వేప, రాగి, కదంబ, మర్రి వంటి వివిధ రకాల మొక్కలు నాటి సంరక్షించనున్నారు. చెరువుల



రక్షణతో పాటు మొక్కలను సంరక్షించి హరితవనాలుగా వాటిని తీర్చదిద్దనున్నారుజగిత్యాల జిల్లాలో పలు చెరువులను మొక్కలు నాటేందుకు ఎంపిక చేశారు. జిల్లా కేంద్రంలో చింతకుంట చెరువు, మోతె చెరువును ఎంపిక చేయగా, ప్రతి చెరువుకు రెండు స్వయం సహాయక సంఘాల నుంచి 6గురు చొప్పున 12 మందిని మొక్కల పర్యవేక్షణకు ఎంపిక చేశారు. అలాగే కోరుట్లలో తాళ్ళ చెరువును ఎంపిక చేసి సర్వర్ నగర్ స్వయం సహాయక సంఘం నుండి 10 మంది సభ్యులను ఎంపిక చేశారు. ధర్మపురిలో కరండ్లపల్లి చెరువు కోసం కరండ్లపల్లి స్వయం సహాయక సంఘాల నుండి 4గురు సభ్యులను ఎన్నుకున్నారు. మెట్‌పల్లి మున్సిపాలిటీలో పెద్ద చెరువును ఎంపిక చేసి వెంకటరావుపేట 4 స్వయం సహాయక సంఘాల నుండి 8 మంది సభ్యులను, రాయికల్ పెద్ద చెరువును ఎంపిక చేసి, కేశవనగర్ స్వయం సహాయక సంఘంలోని 5 గురు సభ్యులను మొక్కల సంరక్షణకు ఎంపిక చేశారు. చెరువు కట్ట చుట్టూ మొక్కలు నాటేందుకు వీలుగా ఎంపిక చేసిన సంఘాల సభ్యులతో కలిసి స్థలాలను మెప్మా డీఎంసీ దుర్గపు శ్రీనివాస్ గౌడ్ ఇటీవల పరిశీలించారు. ప్రాంతాల్లోని బతుకమ్మ మాట్లను పరిశీలించి వాటిని ఎంపికచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జూన్ 5న ఈ మొక్కలు నాటే ప్రక్రియ ప్రారంభిస్తారు. ఆగస్టు 31వరకు గడువు విధించారు. నాటిన ప్రతీ మొక్కకు జియో ట్యాగింగ్ చేయనున్నారు. మొక్కల సంరక్షణ తీరును నేరుగా కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి ఆన్‌లైన్ కాల్ ద్వారా పర్యవేక్షించనున్నారు. మొక్కలు నాటిన నుంచి వృక్షాలుగా ఎదిగేలా సంరక్షించాల్సిన బాధ్యత ఎంపిక చేసిన సంఘ సభ్యులపైనే ఉంటుంది.స్థలాలను గుర్తించాం..అమృత్ మిత్ర 2.0లో భాగంగా స్వయం సహాయక సంఘం సభ్యుల ద్వారా మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇందుకోసం మున్సిపల్ పరిధిలో ప్రాంతాలను గుర్తించడంతో పాటు మొక్కలు నాటే రెండు సంఘాల సభ్యులను ఎంపిక చేశాం. వారికి నీలంరంగు చీరలు, టోపి, పెన్ను, హ్యాండ్ బ్యాగ్, నోట్‌బుక్, వాటర్ బాటిల్‌తో కూడిన కిట్‌ను అందజేస్తాం. లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించేలా వాటికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఆయా సభ్యులతో పరిశీలించాము. త్వరలోనే టార్గెట్‌ను పూర్తి చేస్తాం.

# మహారాష్ట్ర తీరంలో
## అనుమానాస్పద బోటు కలకలం

**మహారాష్ట్ర** సముద్రతీరంలో ఓ విదేశీ బోటు కలకలం రేపుతోంది. రాయ్‌గఢ్ జిల్లాలోని రేవ్‌దండాలో గల కొర్లై తీరం సమీపంలో అనుమానాస్పద బోటును భద్రతా సిబ్బంది గుర్తించారు. దీంతో అలర్ట్ అయిన అధికారులు తీర ప్రాంతంలో భద్రతను పెంచారు.రేవ్‌దండాలోని కొర్లై తీరానికిరెండు నాటికల్ మైళ్ల దూరంలో ఈ పడవను భద్రతా



సిబ్బంది గుర్తించింది. పడవకు పాకిస్థాన్ గుర్తులు ఉన్నట్లు సమాచారం. అది తీరానికి కొట్టుకొచ్చి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అనుమానాస్పద పడవ గురించి సమాచారం అందుకున్న రాయ్‌గఢ్ పోలీసులు బాంబ్ స్క్వాడ్ బృందంతో అక్కడికి చేరుకొన్నారు. నేవీ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది కూడా తీరానికి చేరుకున్నట్లు రాయ్‌గఢ్ పోలీసులు తెలిపారు.ఈ అనుమానాస్పద పడవ ఘటన ముంబై ఉగ్రదాడి ఘటనను గుర్తు చేస్తుండటంతో పోలీసులు, భద్రతా సిబ్బంది హై అలర్ట్ అయ్యారు. తీర ప్రాంతంతోపాటు రాయ్‌గఢ్ జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాదు ముందుజాగ్రత్త చర్యగా తీరంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు అనుమానాస్పద పడవ నుంచి రెడ్‌లైట్ వస్తున్నట్లు గుర్తించారు. భారీ వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా పడవ ఉన్న ప్రాంతానికి చేరుకునేందుకు ఆటంకం ఎదురవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రాయపోల్ ఎస్ఐగా మానస బాధ్యతల స్వీకరణ

**రాయపోల్, జులై 07 :** రాయపోల్ ఎస్ఐగా మానస సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన విక్కుర్తి రఘుపతి బదిలీపై గజ్వేల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొగుట పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా విధులు నిర్వహించిన మానస రాయపోల్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మానసను వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు.



ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మానస మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు. ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# పెంచిన పని గంటలను రద్దు చేయాలని కార్మిక సంఘాల నిరసన

కొత్తగూడెం అర్బన్, జులై 07 : రాష్ట్ర ప్రభుత్వం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ చట్టం కింద పని గంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు కార్మిక సంఘాల నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జీఓ కాపీలను తగులబెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ సర్కార్ కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పని గంటల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు .వాణిజ్య సంస్థలో పనిచేసే ఉద్యోగులతో, కార్మికులతో 10 గంటలు పని చేయించుకోవచ్చని, వారానికి 48 గంటలు మాత్రమే పని కల్పించాలని, అది దాటితే ఓటి చెల్లించాలని ఉందన్నారు. ఈ జీఓ వల్ల వాణిజ్య సంస్థలు లాభం పొందుతాయి కానీ అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదన్నారు. పైగా మరింత శ్రమదోపిడికి గురవుతారనీ ఆవేదన




వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీని ఒకవైపు విమర్శిస్తూనే మరో వైపు కేంద్రం తీసుకువచ్చిన కార్మిక చట్టాలను అమలు చేయడంలో భాగంగానే పని గంటల పెంపు విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడంపై బడే భాయ్ చోటే భాయ్ ఇద్దరు ఒకటేనని తేలిపోయిందని ధ్వజమెత్తారు.పని గంటల పెంపు వల్ల కార్మికులు ఒత్తిడికి గురవుతారని, దీనివల్ల అనేక మానసిక శారీరక సమస్యలు వస్తాయనీ కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని లేనిపక్షంలో దశల వారీగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ, బీఆర్‌టీయూ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఐ.కృష్ణ, బండి నాగేశ్వరరావు, శంకర్ రెడ్డి, ఏ జే.రమేశ్, జిల్లా నాయకులు సారంగపాణి, గౌని నాగేశ్వరరావు, నమిళ్ల సంజీవ్, దొడ్డా రవికుమార్, సత్య, గెద్దాడి నగేశ్, నారాయణ, మల్లికార్జున్, లక్ష్మి, శ్రీమన్నారాయణ, పావని, విజయ పాల్గొన్నారు

# గంజాయి, ఇసుక మాఫియాకు అడ్డాగా కోదాడ

**కోదాడ, జులై 07 :** గంజాయి, ఇసుక మాఫియాకు కోదాడ అడ్డాగా మారిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రా సరిహద్దుల నుండి గంజాయి కోదాడ డివిజన్‌లోని మండలాలతో పాటు గ్రామాలకు విస్తరించడంతో యువత మత్తులో మునిగి నిర్వీర్యం అవుతున్నట్లు తెలిపారు. ఇటీవల కోదాడ మండలం దొరకుంట, అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి పట్టుబడ్డ విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. గతంలో గంజాయి, ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని గగ్గోలు పెట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్ పద్మావతి ఇప్పుడేం ఏం సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు.అస్తవ్యస్తంగా పట్టణ, గ్రామీణ వ్యవస్థ అధికార యంత్రాంగం మద్దతుతో గంజాయి, ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నప్పటికీ, నియోజకవర్గ ప్రజల అభివృద్ధే లక్ష్యమని గొప్పలు చెప్పుకునే మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిలువరించలేకపోయారని, పాలన గాడి తప్పిందన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గ్రామాల పేరిట



పాలేరు వాగు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ఎక్కువ రేటుకు అమ్ముతున్నప్పటికీ పట్టించుకునే దిక్కేలేదని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణాలు, పల్లెలు పచ్చదనంతో కళకళలాడితే, నేడు గ్రామాల్లో ట్రాక్టర్ డీజిల్‌కు డబ్బులు లేక పారిశుధ్యం లోపంతో కంపు కొడుతున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఎన్ని సమీక్షలు చేసినా ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదన్నారు. కోదాడ ప్రభుత్వ దవాఖానాలో రెండేడ్లుగా ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేదలు ప్రైవేట్ దవాఖానాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు రైతులకు అవసరమైన యూరియాను కూడా సకాలంలో సరఫరా చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కవిత, రమేశ్, నర్సిరెడ్డి, భూపాల్ రెడ్డి, సురేశ్, నయీమ్, మధుసూదన్ రెడ్డి, కర్ల సుందర్ బాబు, లలితా రామారావు, వెంకట్, చంద్రశేఖర్, ఇమ్రాన్ ఖాన్, ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ
## ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శ

**త్రిపురారం, జూలై 07 :** త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన కళాకారుడు కలకొండ శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం దుగ్గేపల్లి గ్రామానికి



చెందిన కందుల రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొనకంచి సత్యనారాయణ కంటి ఆపరేషన్ చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజీ మార్కెట్ ఛైర్మన్ కామర్ల జానయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గుండెబోయిన వెంకన్న, బైరం కృష్ణ, అనుముల శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మజ్జిగపు వెంకట్‌రెడ్డి, జంగిలి శ్రీను, పొలగాని నరసింహాగౌడ్, చింతకాయల యాదయ్య, వెంకటయ్య, మడుపు వెంకటేశ్వర్లు, ధనావత్ రవి, కొండలు, రామలింగయ్య, సందీప్, గోపి, ఇసాక్ పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లు తొలగించాలి : తాసీల్దార్ అనిత



**రాజాపేట, జులై 07 :** రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బోగస్ ఓట్లను గుర్తించి తొలగించాలని రాజాపేట తాసీల్దార్ అనిత బీఎల్ఓలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారుల శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. అర్హత ఉండి, స్థానికంగా నివాసం ఉండే ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఓటు హక్కు నమోదు చేయించడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అలాంటి వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించి జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ అశోక్, వెంకటేశ్వరరెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ హరనాథ్ రెడ్డి, దూడల వెంకటేశ్, రాజు, దినేశ్, ఉమాశేఖర్, ఉదయకుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు

**చర్లపల్లి, జూలై 7 :** నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్, చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నోట్‌బుక్స్, వివిధ సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా వాసవి మిత్ర మండలి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, పేదల సంక్షేమానికి కృషి చేయడం హర్షనీయమన్నారు. అనంతరం వాసవి మిత్ర మండలి ప్రతినిధులు



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవివాత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది నాగరాజుగుప్తా. రెబిల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు నందిని, ప్రతినిధులు రాముని తిరుమల్లేశ్, గంప కృష్ణ, అమర కృష్ణ, అనుముల నర్సింగ్‌రావు, నగేశ్, శ్రావణ్‌కమార్, ముత్యాలు, శ్రీనివాస్, చందా సంతోష్, కూర శ్రీనివాస్, మురళి, వీబీవీ.కృష్ణ, నాగేశ్వర్‌రావ, హనుమంత్‌రావు, రామచంద్రా, తారకేశ్వర్, భగవాన్, కైలాసం, సంతోష్, శ్రీనివాస్, జగదీష్, నాగరాజు, తాటి శ్రీనివాస్, నవీన్, అరుణ్, శివ, గిరిబాబు, నేమూరి మహేశ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహ్మా, లక్ష్మీనారాయణ, బాల్‌రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా






ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై పెద్ద పెట్టున విమర్శలు వచ్చాయి. సుదీర్ఘ ఫార్మాట్‌కు గంభీర్ కోచ్‌గా పనికిరాడని.. అతడి కోచింగ్‌లో టెస్టుల్లో అపజయాలే తప్ప సాధించిందేమీ లేదనే కామెంట్స్ వినిపించాయి. యువ సారథి శుబ్‌మన్ గిల్ టీమ్‌ను సమర్థంగా నడిపించలేడని.. అతడి స్థానంలో మరో సీనియర్ ఆటగాడికి కెప్టెన్సీ ఇవ్వాలనే డిమాండ్స్ వచ్చాయి. అయితే వీటన్నింటికీ ఒకే ఒక్క మ్యాచ్‌తో సాలిడ్ ఆన్సర్స్ దొరికాయి. ఒక్క విజయంతో విమర్శించిన నోళ్లు అన్నీ మూసుకుపోయాయి. రెండింటా తిరుగులేదు..రెండో టెస్ట్‌లో కెప్టెన్ గిల్ చెలరేగి ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగుల ధనాధన్ నాక్స్‌తో అదరగొట్టాడు. ఓవర్సీస్‌లో పరుగులు చేయలేడనే అపవాదుకు రెండు టెస్టులతో స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చాడు గిల్. అలాగే కెప్టెన్సీ ఒత్తిడిని బ్యాటింగ్‌లో చూపించనని పెర్ఫార్మెన్స్ ద్వారా క్లియర్ స్టేట్‌మెంట్ ఇచ్చేశాడు. బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ, వారికి నచ్చినట్లు ఫీల్డింగ్ సెట్ చేస్తూ కావాల్సిన ఫలితం రాబట్టాడు. తద్వారా కెప్టెన్‌గానూ తనకు తిరుగులేదని అతడు నిరూపించుకున్నాడు.పక్కా ప్లానింగ్‌తో..గంభీర్ కూడా కోచింగ్‌లో తాను తక్కువ కాదని.. ఇతర ఫార్మాట్లలాగే టెస్టుల్లోనూ తాను సక్సెస్ అవుతానని చెప్పకనే చెప్పేశాడు. కెప్టెన్ గిల్‌తో కలసి అతడు పన్నిన వ్యూహాలు అన్నీ విజయవంతం అయ్యాయి. ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక దగ్గర నుంచి బౌలింగ్ చేంజెస్, ఫీల్డింగ్ పొజిషన్స్, బ్యాటింగ్ ఆర్డర్.. ఇలా ప్రతి దాంట్లో గిల్‌తో కలసి అతడు చేసిన ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ అన్నీ అదిరిపోయాయి. దీంతో ఇన్నాళ్లూ వీళ్లను తిట్టిన విమర్శకులు ఇప్పుడు ఎటు పోయారని నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. ఓడినప్పుడు తిట్టారని.. ఇప్పుడు గెలిచారు కాబట్టి ప్రశంసించాల్సిందేనని కామెంట్స్ చేస్తున్నారు.

# మళ్లీ పెరగనున్న రీఛార్జ్ ధరలు ఈసారి ఎంతో తెలుసా




మొబైల్ యూజర్లకు మళ్లీ షాకింగ్ న్యూస్. ఈ ఏడాది చివరి నాటికి మొబైల్ రీఛార్జ్ ధరలు 10 నుంచి 12 శాతం పెరిగే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. గత జులై 2024లో ఇప్పటికే టెలికాం కంపెనీలు ధరలను 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. ఇప్పుడు మరోసారి రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో రీఛార్జ్ ప్లాన్స్ మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. అయితే, ఈసారి కంపెనీలు కొత్త విధానాన్ని అనుసరించనున్నట్లు సమాచారం. మధ్య స్థాయి, ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లను ఎంచుకునే వినియోగదారులపై ఈ ధరల పెంపు ఎక్కువగా ఉంటుందని తెలిసింది.మళ్లీ పెంపు ఎందుకుభారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా వంటి ప్రముఖ టెలికాం సంస్థలు ఈ ధరల పెంపును అమలు చేయనున్నాయని ఓ నివేదిక తెలిపింది. గత ధరల పెంపు తర్వాత కేవలం 18 నెలల్లోనే మరోసారి ధరలు పెరగడం వినియోగదారులకు నిజంగా ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. అయితే, ఈ ధరల పెంపునకు ప్రధాన కారణం మే నెలలో యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరగడమని అంటున్నారు. దీంతో భారత టెలికాం రంగంలో మొత్తం యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 108 కోట్లకు చేరింది. వీరి అవసరాలకు సంబంధించి సెకండరీ సిమ్‌లు మళ్లీ వినియోగంలోకి రావడం కూడా ఒక కారణమని చెబుతున్నారు .తక్కువ ధర ప్లాన్స్ మాత్రం..తక్కువ ప్లాన్‌ల ధరలను పెంచితే, వినియోగదారులు ఇతర టెలికాం కంపెనీలకు మారే అవకాశం ఉందని కంపెనీలు భావిస్తున్నాయి. అందుకే, తక్కువ ధరల ప్లాన్‌లను అలాగే ఉంచి, ఎక్కువ ధరల ప్లాన్‌ల ధరలను పెంచాలని చూస్తున్నాయి. ఈ ధరల పెంపు విధానంలో కంపెనీలు డేటా వినియోగం, డేటా స్పీడ్, ఎక్కువ డేటా వినియోగం ఆధారంగా వినియోగదారులను విభజించే అవకాశం ఉందని సమాచారం. లాభాలను పెంచుకోవడానికి..ఈ విధానం ద్వారా కంపెనీలు తమ వినియోగదారులను ఇతర నెట్‌వర్క్‌లకు కోల్పోకుండా, ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మొత్తంగా ఈ ధరల పెంపు మాత్రం వినియోగదారులకు అదనపు భారం కావొచ్చు. అయినప్పటికీ టెలికాం కంపెనీలు తమ వ్యాపార లాభాలను పెంచుకో వడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. ఈ మార్పులు ఎలా అమలవుతాయి. వినియోగ దారులు దీనిని ఎలా స్వీకరిస్తారనేది చూడాలి మరి.

# ముంబైకి టాటా. దేశవాళీలో కొత్త జట్టుతో చేరిన షా



భారత క్రికెటర్ పృథ్వీ షా ఈసారి దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుకు ఆడనున్నాడు. ఈమధ్యే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందుకున్న షా ముంబైతో సుదీర్ఘ అనుబంధాన్ని తెంచుకున్న షా సోమవారం మహారాష్ట్ర టీమ్‌లో చేరాడు. షా రాకను స్వాగతించిన మహారాష్ట్ర క్రికెట్ సంఘం ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈ చిచ్చర పిడుగుకు 100 నంబర్ జెర్సీని కేటాయించింది ఎంసీఏ. ఫస్ట్ క్లాస్‌లో, ఐపీఎల్‌లో షా అనుభవం తమ జట్టుకు ఎంతో ఉపకరిస్తుందని ఎంసీఏ అధ్యక్షుడు రోహిత్ పవార్ వెల్లడించాడు. త్వరలో ఆరంభం కానున్న దులీప్ ట్రోఫీ, రంజీ ట్రోఫీలో మహారాష్ట్ర తరఫున షా బరిలోకి దిగనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో చెలరేగి ఆడేందుకు సిద్దమవుతున్నాడీ హిట్టర్.దేశవాళీలో తన ఆటకు సానబెట్టుకోవడంలో ఎంతో సాయపడిన ముంబై జట్టుకు షా కృతజ్ఞతలు తెలిపాడు. 'గత ఏడాది కాలంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా. ప్రస్తుతం నా కెరియర్ దృష్ట్యా మహారాష్ట్ర జట్టుతో చేరడం నిజంగా నాకు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నా. క్రికెటర్‌గా నేను మరింత మెరుగవుతాననే నమ్మకం ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నాకు పలు అవకాశాలు కల్పించిన ముంబై క్రికెట్ సంఘానికి ధన్యవాదాలు' అని షా తెలిపాడు .క్రమశిక్షణ కొరవడడంతో. .దేశవాళీలో రికార్డు స్కోర్లతో అలరించిన షా అంతర్జాతీయంగా రాణించలేకపోయాడు. 58 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 4,556 రన్స్ కొట్టిన ఈ డాషింగ్ బ్యాటర్ భవిష్యత్ స్టార్‌గా ఎదుగుతాడనుకుంటే ఫిట్‌నెస్ లేమితో, క్రమశిక్షణ కొరవడడంతో జట్టులో చోటు కోల్పోయాడు. దేశవాళీలో గొప్ప ప్రదర్శనతో పునరాగమనం చేయాలనుకున్నా సాధ్యం కాలేదు. పదిహేడో సీజన్ ఐపీఎల్‌లో దారుణంగా విఫలమైన అతడు పలుమార్లు వివాదాల్లో నిలిచాడు. ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్ ఓపెనర్లుగా అవతరించడంతో షాకు దారులు మూసుకుపోయాయి. పైగా ఫామ్ కూడా లేకపోవడంతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టేశారు. నిరుడు ఫిట్‌నెస్ సమస్యతో అతడు ముంబై తరఫున రంజీ ట్రోఫీలో ఆడలేకపోయాడు. దాంతో, తన కెరీర్ ప్రశ్నార్థకం అవుతుందని గ్రహించిన షా.. దేశవాళీలో కొత్త జట్టుకు ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు విన్నవిస్తూ ఎన్‌ఓసీ ఇవ్వాల్సిందిగా కోరాడు. జూన్ నెలాఖర్లో షాకు ఎన్‌వోసీ వచ్చింది. ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా మహారాష్ట్ర జట్టుతో కలిశాడు షా.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు తెలిపే ఏ దేశానికైనా అదనంగా పదిశాతం టారిఫ్ విధించనున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దాంతో రూపాయి విలువ పతనమైంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి 47 పైసలు తగ్గి 85.86 వద్ద ముగిసింది. ఈ క్రమంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే బెంచ్ మార్క్ సూచీలు సోమవారం ఉదయం 83,398.08 స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,262.23 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 83,516.82 పాయింట్లకు చేరింది.చివరకు 9.61 పాయింట్లు పెరిగి 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 0.30 పాయింట్లు పెరిగి 25,461.30 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,617 షేర్లు లాభపడగా.. 2,294 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.27 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం క్షీణించింది. ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ 1.6శాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.4శాతం లాభపడింది. మీడియా ఇండెక్స్ ఒకశాతం, ఐటీ, మెటల్ ఇండెక్స్ 0.7శాతం తగ్గాయి. టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఓఎన్‌జీసీ, ఎటర్నల్ నష్టపోగా.. హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్, నెస్లే ఇండియా, జియో ఫైనాన్షియల్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి.

# బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో భారీ ఓటమి.



బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలైంది. 336 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. ఈ నెల 10 నుంచి మూడో టెస్ట్ జరుగనున్నది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లండ్ జట్టు.. రెండోటెస్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఘోర పరాజయంతో లార్డ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఆతిథ్య జట్టు కీలక మార్పులు చేసింది. రెండో టెస్టులో బౌలర్లు పెద్దగా రాణించకపోవడంతో టీమ్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ త్రయం అద్భుతం చేయలేకపోయింది. ఈ క్రమంలో ప్లేయింగ్-11లో పేసర్ గస్ అట్కిన్సన్‌ను మూడో టెస్టుకు ఎంపిక చేసింది.ఇంగ్లండ్ జట్టు జోఫ్రా ఆర్చర్‌తో పాటు జామీ ఓవర్టన్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉన్నది. ఓవర్టన్, అట్కిన్సన్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేసే సత్తా ఉన్నది. దాంతో జట్టు ప్రయోజనకరంగా ఉండనున్నది. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు ఉపకరిస్తుంది. ఈ క్రమంలో షోయబ్ బషీర్ స్థానంలో అదనంగా ఫాస్ట్ బౌలర్‌ను ఆడించాలని భావించే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో క్రిస్ వోక్స్ లేదంటే కార్సేకు అవకాశం ఇవ్వొచ్చు. అదే సమయంలో ఓ బ్యాట్స్‌మన్‌కి విశ్రాంతి ఇస్తే.. జాకబ్ బెథెల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.బెథెల్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. రెండోటెస్టులో ఐదురోజు వర్షం కారణంగా ఆట ఆలస్యంగా మొదలైంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో భారత్ ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్ టెస్టులో ఆకాశ్ 186 పరుగులు ఇచ్చి పది వికెట్ల కూల్చాడు. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్ దీప్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 88 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా.. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులు ఇచ్చి ఆరు వికెట్ల తీశాడు. 608 పరుగుల అసాధ్యమైన లక్ష్య చేధనలో ఆతిథ్య జట్టు 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

# ఏది నిజం.. క్రెడిట్ కార్డులపై ఈ అపోహలు వద్దు



నగదు అవసరాల్లో క్రెడిట్ కార్డులు కొంత వెసులుబాటును, మరికొంత సౌకర్యాన్నిస్తాయి. అయితే వీటిపై నెలకొన్న కొన్ని అపోహలు.. వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఫలితంగా అవి వారి ఆర్థిక సామర్థ్యాన్నీ దెబ్బతీస్తున్నాయి. నిజానికి డిజిటల్ ఫైనాన్స్ నానాటికీ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో క్రెడిట్ కార్డులపై పేరుకుపోయిన అపోహలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరి నిపుణులు ఏం చెప్తున్నారు?మినిమం పేమెంట్స్‌పై క్రెడిట్ కార్డుపైనున్న బకాయిని పూర్తిగా చెల్లించకుండా మినిమం పేమెంట్స్ లేదా దానిపై వడ్డీలు చెల్లిస్తూపోతే క్రెడిట్ స్కోర్ పెరుగుతుందని చాలామంది అనుకుంటున్నారు. కానీ ఇది అపోహే. ప్రతి నెలా మీ బకాయిలను పూర్తిగా చెల్లించడమే మంచిది. అప్పుడే క్రెడిట్ స్కోర్ పెరగడానికి వీలుంటుంది. కాబట్టి నెలనెలా మీ పూర్తిస్థాయి బకాయివాయిదాలను చెల్లిస్తూ వడ్డీ చార్జీలకు దూరంగా ఉండండి. దీనివల్ల రుణదాత (బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు)లకు మీ ఆర్థిక క్రమశిక్షణ నచ్చుతుంది. అది అంతిమంగా మీ క్రెడిట్ స్కోర్ పురోగతికి దోహదపడగలదు.పాత కార్డులపై వాడని పాత క్రెడిట్ కార్డులను క్లోజ్ చేసుకోవాలన్నది మంచి ఆలోచనే. అయితే అది మీ క్రెడిట్ స్కోర్‌ని దెబ్బతీసే అవకాశమున్నది. ఎందుకంటే పాత కార్డులను తీసేస్తే మీకు అందుబాటులో ఉండే మొత్తం రుణ పరిమితి తగ్గిపోతుంది. కాబట్టి మీ పాత కార్డులనూ ఉంచుకోండి. ప్రధానంగా వార్షిక చార్జీలు లేకపోతే అస్సలు వాటిని వదులుకోవద్దు.ఒక్కటే కార్డు..అసలు ఒక్క క్రెడిట్ కార్డూ లేకపోవడం కంటే ఒకటైనా ఉండటం ఉత్తమం. అయితే ఒకటికి మించి క్రెడిట్ కార్డులు ఉండటం వల్ల మీ రుణ పరపతికి అవి అద్దం పడుతాయి. రివార్డు పాయింట్లు పెరిగి మీ క్రెడిట్ స్కోర్, అందుబాటులో ఉండే రుణ లభ్యత కూడా పెరుగుతుంది. కనుక రోజువారీ అవసరాలకు, ప్రయాణాలు లేదా రివార్డులకు, తక్కువ అధిక రుణాల కోసం ఇలా వేర్వేరు అవసరాలకు 2-3 క్రెడిట్ కార్డులను మెయింటేన్ చేయండి.రుణ అప్పుడే క్రెడిట్ స్కోర్ పెరగడానికి వీలుంటు భారంక్రెడిట్ కార్డులను దుర్వినియోగం చేస్తేనే రుణ భారం పెరుగుతుంది. నిజానికి సరిగ్గా వాడితే ఇవి శక్తివంతమైన ఆర్థిక సాధనాలే. వడ్డీరహిత రుణాలు, రివార్డులు తదితర ప్రయోజనాలను పొందవచ్చు.కొత్త కార్డులుక్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది అన్నది కూడా పూర్తిగా నిజం కాదు. అయితే అతిగా క్రెడిట్ కార్డుల కోసం ఆరా తీయడం, దరఖాస్తులు చేసుకోవడం మాత్రం ఇబ్బందికరమే. కానీ ఏటా ఒకటి లేదా రెండు విచారణలు క్రెడిట్ కార్డుల కోసం చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌కు దీర్ఘకాలంలో వచ్చే ప్రమాదమేమీ లేదు. పైగా కొత్త కార్డుతో క్రెడిట్ స్కోర్ పెరిగేందుకే ఎక్కువగా అవకాశాలున్నాయి.డెబిట్ కార్డులే ఉత్తమం?క్రెడిట్ కార్డుల కంటే డెబిట్ కార్డులే ఉత్తమమన్న అభిప్రాయం చాలామందిలో ఉన్నది. అయితే మీ ఖాతాలో నగదు నిల్వలున్నప్పుడే డెబిట్ కార్డులకు విలువ. కానీ క్రెడిట్ కార్డులతో చేతిలో నగదు లేకున్నా.. కనీస అవసరాలను తీర్చుకునే వెసులుబాటు ఉంటుంది. షాపింగ్‌లు, ఇతర కొనుగోళ్లలో నగదు రాయితీలు, ప్రోత్సాహకాలనూ పొందవచ్చు. అయితే మితిమీరిన ఖర్చులు చేస్తే మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఖాయం. కాబట్టి వివేకంతో వ్యవహరించాలి.

# ఐసీసీ కొత్త సీఈవోగా సంజోగ్ గుప్తా నియామకం




దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి కొత్త సీఈవోగా మీడియా మొఘల్ సంజోగ్ గుప్తా(ను నియమించారు. చాలా సుదీర్ఘమైన రీతిలో రిక్రూట్మెంట్ ప్రక్రియ జరిగింది. మార్చిలో కొత్త సీఈవో రిక్రూట్మెంట్ ప్రాసెస్ మొదలైంది. జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియన్సెస్ సీఈవోగా చేశారాయన. ఐసీసీ సీఈవోగా తక్షణమే గుప్తా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఐసీసీ చైర్మెన్‌గా జేషా కొనసాగుతున్న విషయం తెలిసిందే. సీఈవో పోస్టు కోసం సుమారు 25 దేశాల నుంచి 2500 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. చేశారు. క్రీడా పరిపాలనా సంఘాలు, సీనియర్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఐసీసీ సీఈవో పోస్టు కోసం పోటీపడ్డారు. అయితే నామినేషన్స్ కమిటీకి ప్రతిపాదిత పేర్లను ఫార్వర్డ్ చేశారు. ఆ కమిటీ గుప్తాను కొత్త సీఈవోగా ఎన్నుకున్నది. ఐసీసీ కమిటీలో డిప్యూటీ చైర్మెన్ ఇమ్రాన్ ఖవాజా, ఈసీబీ చైర్మెన్ రిచర్డ్ థాంప్సన్, ఎస్-ఎల్‌సీ ప్రెసిడెంట్ షమ్మి సిల్వా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఉన్నారు.కమిటీ ప్రతిపాదించిన పేరును చైర్మెన్ జేషా అప్రూవ్ చేశారు. ఆ తర్వాత ఐసీసీ బోర్డుకు చేరవేశారు. సీఈవోగా నియమితుడైన తర్వాత సంజోగ్ గుప్తా ప్రకటన రిలీజ్ చేశారు. క్రికెట్ అభివృద్ధికి సహకరించనున్నట్లు చెప్పారు. ఐసీసీ బోర్డు సభ్యులతో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుగా గుప్తా తన కెరీర్‌ను మొదలు పెట్టాడు. 2010లో అతను స్టార్ ఇండియాలో చేరాడు. కాంటెంట్, ప్రోగ్రామింగ్, స్ట్రాటజీ అంశాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. డిస్నీ, స్టార్ ఇండియా స్పోర్ట్స్ చీఫ్‌గా ఉన్నారు. జియోస్టార్ స్పోర్ట్స్ సీఈవోగా నవంబర్ 2024లో నియమితుడయ్యారు.

# అమ్మకాల ఒత్తిడికి అవకాశం

దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేశారు. ఆయా రంగాల షేర్లను దూరం పెడుతూ కొనుగోళ్లకు అంతగా ఆసక్తి కనబర్చలేదు. విదేశీ ఇన్వెస్టర్లు సైతం పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 626.01 పాయింట్లు లేదా 0.74 శాతం కోల్పోయి 83,432.89 వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 176.80 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 25,461 దగ్గర స్థిరపడింది. అయితే రుతు పవనాలు ఇంకా దేశవ్యాప్తంగా విస్తరించకపోవడంతో వ్యవసాయంపై గుబులు పట్టుకుంటున్నది.అలాగే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతుండటం కొంత ఆందోళనకరంగానే ఉన్నదని చెప్పవచ్చు. దీంతో ఇన్వెస్టర్లు ఈ వారం అమ్మకాల ఒత్తిడిలోనే ఉండవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇక ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగతకొంత ఆందోళనకరంగానే ఉన్నదని చెప్పవచ్చు. దీంతో ఇన్వెస్టర్లు ఈ వారం అమ్మకాల ఒత్తిడిలోనే ఉండవచ్చన్న అంచనాలైతే ఉన్నాయ మదుపరుల (ఎఫ్ఐఐ) మార్కెట్లను నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,100 పాయింట్ల స్థాయి కీలకమైనద నుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. కానీ సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,700-25,900 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# వెంకటేష్ లైనప్ చాలా పెద్దదే.

## చిరంజీవి చిత్రం గురించి ఏమన్నారంటే



విక్టరీ వెంకటేష్ సినిమాలకి మినిమం గ్యారెంటీ ఉంటుంది. అయితే ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం చిత్రంతో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకటేష్ ఆ తర్వాత సినిమా కోసం దాదాపు ఆరు నెలలు గ్యాప్ తీసుకున్నారు. ఆయన కొత్త సినిమా ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నారు. అయితే వెంకటేష్ సినిమాలకి సంబంధించి నెట్టింట అనేక ప్రచారాలు జరుగుతున్నా దేనిపై క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలోనే యుఎస్ లో జరుగుతున్న నాట్స్ 2025 వేడుకలో తన నుంచి రాబోయే చిత్రాల గురించి స్వయంగా క్లారిటీ ఇచ్చేశారు వెంకటేష్. వాటిలో అందరూ ఎదురు చూస్తున్న త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ చిత్రంతో పాటు చిరంజీవి చిత్రం కూడా ఉంది. వెంకీ మామ మాట్లాడుతూ.. త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో ఓ సినిమా ఉంటుందని కన్ఫర్మ్ చేశారు. ఇది తొలి అధికారిక స్టేట్‌మెంట్‌గా చెప్పుకోవచ్చు. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రాజెక్ట్‌లో తాను ఓ కీలక పాత్రలో కనిపించ నున్నట్లు తెలిపారు. గతకొంతకాలంగా వస్తున్న వార్తలపై ఇప్పుడు పూర్తి క్లారిటీ ఇచ్చారు. సూపర్ హిట్ సిరీస్ అయిన 'దృశ్యం'కి మూడో భాగం కూడా ఉంటుందని వెంకటేష్ వెల్లడించారు. అందులో మీనాతో కలిసి నటించబోతున్నట్టు తెలియజే శారు. మరోవైపు, నందమూరి బాలకృష్ణ సిని మాలోనూ ఓ స్పెషల్ కేమియో చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో వెంకటేష్ 2025లో సినిమాల పరంగా బిజీగా ఉండబోతున్నట్టు స్పష్టమైంది.వెంకటేష్ %–% త్రివిక్రమ్ సినిమా ఎప్పుడో అనౌన్స్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న చేసినా, ఇప్పటివరకు పూర్తి స్క్రిప్ట్ రెడీ కాలేదని తెలుస్తోంది. అందుకే వెంకీ మామ అప్పటి వరకూ మిగతా ప్రాజెక్టులపై ఫోకస్ పెడుతున్నట్లు అర్థమవుతోంది. ఇటీవల వెంకటేష్ చేసిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ?300 కోట్ల క్లబ్‌లో చేరడం ద్వారా, చిరంజీవి 'వాల్తేరు వీరయ్య' (?250 కోట్లు) రికార్డును మించిపోయింది. దీంతో టాలీవుడ్ సీనియర్ హీరోలలో వెంకటేష్ ఇప్పుడు టాప్ పొజీషన్‌లో నిలిచారు. మొత్తానికి వెంకటేష్ ఫ్యూచర్ ప్రాజెక్టులపై పాజిటివ్ బజ్ నడుస్తోంది. అనీల్–చిరంజీవి చిత్రం పొంగల్ కానుకగా రానుండగా, ఈ చిత్రంతో మళ్లీ సంక్రాంతికి తెరపైకనిపించిసందడిచేయనున్నారు వెంకటేష్.

## నేను ఆమెను సరిగ్గా చూసుకోలేకపోతున్నా



కన్నడ క్యూటీ రష్మిక ప్రస్తుతం ఫుల్ బిజీ.. చేతినిండా సినిమాలతో గ్యాప్ లేకుండా షూటింగ్స్ లో పాల్గొంటుంది. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయింది. రీసెంట్ గా పుష్ప2, ఛావా, కుబేర సినిమాలతో బ్లాక్ బస్టర్స్ అందుకుంది. అలాగే ఈ చిన్నది ఇప్పుడు బడా హీరోల సినిమాల్లోనూ నటిస్తుంది. స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతున్న రష్మిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యింది. వీకెండ్ సెలవుల కోసం నేను ఏడుస్తాను అని తెలిపింది రష్మిక. ఈ ముద్దుగుమ్మ తన ఫ్యామిలీని బాగా మిస్ అవుతుందట.. ముఖ్యంగా తన చెల్లిని, తనతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నా అంటూ ఎమోషనల్ అయ్యింది రష్మిక. స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతున్న రష్మిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యింది. వీకెండ్ సెలవుల కోసం నేను ఏడుస్తాను అని తెలిపింది రష్మిక. ఈ ముద్దుగుమ్మ తన ఫ్యామిలీని బాగా మిస్ అవుతుందట.. ముఖ్యంగా తన చెల్లిని, తనతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నా అంటూ ఎమోషనల్ అయ్యింది రష్మిక. రష్మికా మాట్లాడుతూ.. నా చెల్లి చాలా చిన్నది.. నా కన్నా 16ఏళ్లు చిన్నది.. ఇప్పుడు తన వయసు 13. నేను తనను చాలా మిస్ అవుతున్నా.. నాకెరీర్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి నేను తనను సరిగ్గా చూసుకోలేదు. నేను ఇంటికి వెళ్లి ఏడాదిన్నర అవుతుంది. మా అమ్మను, చెల్లిని చాలా మిస్ అవుతున్నా.. రష్మికా మాట్లాడుతూ.. నా చెల్లి చాలా చిన్నది.. నా కన్నా 16ఏళ్లు చిన్నది.. ఇప్పుడు తన వయసు 13. నేను తనను చాలా మిస్ అవుతున్నా.. నాకెరీర్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి నేను తనను సరిగ్గా చూసుకోలేదు. నేను ఇంటికి వెళ్లి ఏడాదిన్నర అవుతుంది. మా అమ్మను, చెల్లిని చాలా మిస్ అవుతున్నా.. నా ఫ్రెండ్స్ ను కూడా బాగా మిస్ అవుతున్నా.. ఒకప్పుడు అందరం కలిసి ట్రిప్స్ కు వెళ్లేవాళ్లం.. కానీ ఇప్పుడు కుదరడం లేదు. ఏడాదిన్నరగా నేను నా స్నేహితులను చూడలేకపోయాను.. మా అమ్మ ఎప్పుడూ ఓ మాట చెప్పేది వృత్తిలో రాణించాలి అంటే వ్యక్తిగత జీవితం త్యాగం చేయాలి అని. నా ఫ్రెండ్స్ ను కూడా బాగా మిస్ అవుతున్నా.. ఒకప్పుడు అందరం కలిసి ట్రిప్స్ కు వెళ్లేవాళ్లం.. కానీ ఇప్పుడు కుదరడం లేదు. ఏడాదిన్నరగా నేను నా స్నేహితులను చూడలేకపోయాను.. మా అమ్మ ఎప్పుడూ ఓ మాట చెప్పేది వృత్తిలో రాణించాలి అంటే వ్యక్తిగత జీవితం త్యాగం చేయాలి అని. మా అమ్మకు నేను రెండింతలు కష్టపడి పని చేస్తా అని చెప్పేదాన్ని.. నేను ఎప్పుడూ మీకు కొత్తదనాన్ని.. భిన్నమైనదాన్ని.. ఆసక్తికరమైన దాన్ని ఇవ్వడానికి ప్రయత్నిస్తాను.. నా సినిమాలు కూడా అలా ఉండేలా సెలక్ట్ చేసుకుంటాను అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. మా అమ్మకు నేను రెండింతలు కష్టపడి పని చేస్తా అని చెప్పేదాన్ని.. నేను ఎప్పుడూ మీకు కొత్తదనాన్ని.. భిన్నమైనదాన్ని.. ఆసక్తికరమైన దాన్ని ఇవ్వడానికి ప్రయత్నిస్తాను.. నా సినిమాలు కూడా అలా ఉండేలా సెలక్ట్ చేసుకుంటాను అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

## ఈ వారంలో చిన్న చిత్రాలదే హవా

జులై రెండో వారంలో పెద్ద సినిమాలేవి విడుదల కాకపోతుండడంతో చిన్న సినిమాలు క్యూట్ కట్టాయి. ముందుగా ఈ వారం అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రం ఆర్కే నాయుడు ది 100. 'మొగలిరేకులు' ఫేం సాగర్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక ఈ సినిమాకి పోటీగా యంగ్ హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ డ్రామా ఓ భామ అయ్యో రామా చిత్రం కూడా జులై 11న థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇక గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ కూడా ఈ నెల 11న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది.పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టపడే 'సూపర్ మ్యాన్' మూవీ ఈ నెల 11న ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే పుల్కిత్ దర్శకత్వంలో రాజ్ కుమార్ రావ్ ప్రధాన పాత్రలో నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా మాలిక్ చిత్రం కూడా ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఓటీటీల్లోకి వచ్చే మూవీస్/వెబ్ సిరీస్‌లు విషయానికి వస్తే.. జులై 8 %–% మూన్ వాక్ (మలయాళం మూవీ %–% జియో హాట్ స్టార్), కరాటే కిడ్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), ది పొనీషియన్ స్కీమ్ (ప్రైమ్ వీడియో), ది అన్ హోలీ ట్రినిటీ (అమెజాన్ ప్రైమ్ వీడియో), వాచ్ ది స్కైస్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), భైరవం ( సిరీస్ %–% ప్రైమ్ వీడియో), రిఫార్మ్‌డ్ (జియో హాట్ స్టార్), అండర్ ఏ డార్క్ సన్ (వెబ్ సిరీస్ %–% నెట్ ఫ్లిక్స్), జియామ్ (నెట్ ఫ్లిక్స్) లో స్ట్రీమ్ కానున్నాయి.

## కాంతార ప్రీక్వెల్ అఫీషియల్ రిలీజ్ డేట్ వచ్చేసింది



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి కానీ తాజాగా రిలీజ్ చేసినగర్జిస్తే ఎలా ఉంటుందో అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది .ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 (గాంధీ జయంతి)న విడుదల కానుంది.సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హొంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు. 'కాంతార: ఏ లెజెండ్ %–% చాప్టర్ 1' ఇప్పటికే భారీ అంచనాలు నెలకొల్పగా, ఈ కొత్త పోస్టర్ ఆ హైప్‌ని మరింత పెంచేసింది. ఈ చిత్రం కూడా భారీ హిట్అవుతుందనిఆలోచనలుచేస్తున్నారుఫ్యాన్స్.

## లోకల్ ట్రైన్ నుంచి దూకి చనిపోవాలనుకున్న స్టార్ హీరోయిన్



సీతారామం చిత్రంతో తెలుగు ప్రేక్షకులకి దగ్గరైన అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఈ ముద్దుగుమ్మ సినిమాలతో పాటు సోషల్ మీడియాలోను తెగ సందడి చేస్తుంటుంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న కష్టాలను వెల్లడించారు. సినిమాల్లో అవకాశాలు లేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ డిప్రెషన్‌తో పోరాడినట్టు చెప్పుకొచ్చింది. ఒకసారి లోకల్ ట్రైన్ నుంచి దూకి చనిపోవాలని కూడా ఆలోచించానని చెప్పారు. అయితే పేరెంట్స్ గుర్తొచ్చి ఆ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు ఆమె చెప్పారు. ప్రస్తుతం మృణాల్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.మృణాల్‌కి చిన్నతనంలోనే నటనపై ఆసక్తి కలగడంతో మొదట సీరియల్స్‌లో నటించి మంచి గుర్తింపు పొందింది. 'కుంకుమ భాగ్య' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో 'సూపర్ 30', 'జెర్సీ' వంటి సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. తెలుగు సినిమా 'సీతారామం'లో నటించి తన క్రేజ్ మరింత పెంచుకుంది. ప్రస్తుతం తెలుగులో, హిందీలో కలిపి సుమారు అరడజను సినిమాలు చేస్తుంది.. ఇందులో అడివి శేష్‌తో 'డెకాయిట్', అల్లు అర్జున్, అట్లీతో కలిసి పనిచేస్తున్న సినిమాలు కూడా ఉన్నాయి. అడివి శేష్ డెకాయిట్ సినిమాలో ముందు శృతి హాసన్ ని హీరోయిన్ గా తీసుకోగా కొన్ని కారణాల వల్ల ఆమె తప్పుకోవాల్సి వచ్చింది. ఫైనల్ గా మృణాల్ ఆ ఛాన్స్ దక్కించుకుంది. డెకాయిట్ ఒక్కటే తెలుగులో మృణాల్ కి ఉన్న ఆఫర్. ఆ సినిమా డిసెంబర్ కి రిలీజ్ అవుతుంది. అయి తే తెలుగుతో పాటు హిందీలో వచ్చిన ప్రతి సినిమాకి ఒకే చెబుతుంది మృణాల్ ఠాకూర్.ఒకప్పుడు అవకాశాల కోసం ఎదురుచూసి డిప్రెషన్‌తో ఇబ్బంది పడ్డా, ఇప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఘన విజయాలు సాధించిన మృణాల్ ఠాకూర్ తన బలాన్ని, పట్టుదలని ప్రదర్శిస్తూ కొత్త పాత్రల్లో మరింత మెరుగైన నటన చూపిస్తున్నారు.ఆమె రానున్న రోజులలో మరింత ఎత్తుకి ఎదగాలని, జీవితంలో మరోసారి అలాంటి పిచ్చి ఆలోచనలు దగ్గరకు రానివొద్దని నెటిజన్స్ సలహాలు ఇస్తున్నారు.

## ఢిల్లీలోని స్టేడియంలో పెద్ది క్రికెట్ మ్యాచ్ ఫైనల్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది' . గత కొద్ది రోజులుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రా %ఆ% రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇటీవల రిలీజ్ అయిన గ్లింప్స్‌లో చరణ్ క్రికెట్ బ్యాట్ పట్టుకుని షాట్స్ కొడుతున్న సీన్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఈ గ్లింప్స్ ద్వారా పెద్ది చిత్రంలో క్రికెట్ నేపథ్యంలో కూడా కొన్ని కీలక సన్నివేశాలు ఉండబోతున్నాయని స్పష్టమైంది.ప్రస్తుతం ఈ సినిమా మౌలాలి రైల్వే స్టేషన్ వద్ద షూటింగ్ జరుపుకుంటోంది. ఆ తర్వాత యూనిట్ నాసిక్ వెళ్లి కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేయనుంది. ఇప్పటికే మైసూరు, రామోజీ ఫిలిం సిటీలో ప్రత్యేకంగా వేసిన సెట్లలో పలు షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు. తాజా సమాచారం ప్రకారం, క్లైమాక్స్‌లో భారీ క్రికెట్ మ్యాచ్ జరగనుండగా, అందులో రామ్ చరణ్ ఒక ఆటగాడిగా కనిపించి జట్టును గెలిపిస్తాడని టాక్ వినిపిస్తోంది. ఈ క్లైమాక్స్ సీన్‌ను ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంలో చిత్రీకరించాలని మేకర్స్ భావిస్తున్నారు. ఈ మేరకు అక్కడి నిర్వాహకులతో చర్చలు కూడా జరుపుతున్నట్టు టాలీవుడ్ వర్గాల సమాచారం.స్టేడియంలో లైవ్ క్రౌడ్, లైట్ అండ్ సౌండ్ ఎఫెక్ట్స్‌తో రియలిస్టిక్ క్రికెట్ విజువల్స్‌ను చూపించేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఉంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్ చరణ్ కు జోడిగా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తుండటం మరో విశేషం. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం మార్చ్ 27, 2026న విడుదల కానుంది అని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. స్పోర్ట్స్ డ్రామా, మాస్ ఎమోషన్, క్రికెట్ ఎలిమెంట్స్ అన్నీ కలిపి 'పెద్ది' సినిమా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చేలా కనిపిస్తోంది. రామ్ చరణ్ కొత్త లుక్, పాత్రలోని ఇంటెన్సిటీ, క్లైమాక్స్ లో క్రికెట్ విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794